APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



రెండ్రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు 2 లో..



వేసవి సెలవులు కాదు.. పాక్షిక పనిదినాలు 2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 22 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 288 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ రు.142 కోట్లు లబ్ధి

- మనీ లాండరింగ్ కేసు విచారణలో ఈడీ సంచలన ఆరోపణలు
- ఈడీ దాఖలు చేసిన ప్రాసిక్యూషన్ కంప్లయింట్‌పై విచారణ
- ఢిల్లీ రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో బుధవారం కొనసాగిన విచారణ

ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త : నేషన్ హెరాల్డ్ కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ సంచలన ఆరోపణలు చేసింది. ఈ కేసులో మనీలాండరింగ్ ద్వారా వారు రూ.142కోట్లు లబ్ధి పొందారని కీలక ఆరోపణలు చేసింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో ఈడీ దాఖలు చేసిన ప్రాసిక్యూషన్ కంప్లయింట్‌పై విచారణ కొనసాగింది బుధవారం జరిగిన విచారణలో ఈడీ తన వాదనలు వినిపించింది. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతో పాటు నిందితులు మనీలాండరింగ్ కు పాల్పడినట్లు పేర్కొంది. ఈ కేసులో ఇప్పటికే చార్జిషీట్ లో సోనియాగాంధీ, రాహుల్ గాంధీల పేర్లతో పాటు పలువురి పేర్లను ఈడీ ప్రస్తావించింది. విదేశీ

మిగతా 2వ పేజీలో..



## కిరానా హిల్స్ మే క్యా హై?

**అణుస్థావరమా... లేక అమెరికా అణ్వాయుధ నిల్వలా ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న అనుమనాలు**

న్యూఢిల్లీ- నీలగిరివార్త : పాకిస్థాన్ సర్గోదా జిల్లాలోని కిరానా హిల్స్‌లో అణు దాడులకు ఉపయోగించే టాక్టికల్ న్యూక్లియర్ వార్‌హెడ్‌లను ఉంచినట్లు వెలువడిన కథనాల పట్లనే మొత్తం ప్రపంచం నేడు దృష్టి సారిస్తోంది. ఇంతకూ ఇవి పాక్‌కు చెందినవా లేక, అమెరికా ఇక్కడ దాచిందా అన్న ప్రశ్న వస్తోంది. అంతర్జాతీయ సమాజం కూడా దీనిపై అనుమానాలు వ్యక్తం చేస్తోంది. కిరానాహిల్స్ సమీపంలో అణుస్థావరాలపై భారత్ వైమానిక దాడుల తరవాతనే హఠాత్తుగా పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ట్రంప్ కూడా దీనిని సమర్థించారు. అందుకే ఇప్పుడు పాక్, అమెరికాల తీరుపై అనుమానాలు వస్తున్నాయి. పాక్‌కు అనుకూలంగా అమెరికా మాట్లాడడం కూడా అనుమానాలు కలిగిస్తున్నాయి. ఎందుకంటే కిరానాహిల్స్‌కు దాదాపు 20 కిలోమీటర్ల దూరంలోనే ముసఫ్ ఎయిర్ బేస్ ఉంది. భారత్ దాడి చేసిన 11 ఎయిర్ బేస్‌లలో ఇది ఒకటి. ఇక్కడి నుంచి కిరానా హిల్స్‌కు కనెక్షన్ ఉందని అంటున్నారు. దీంతో ఇక్కడే వార్‌హెడ్లకు నష్టం జరిగి రేడియో యాక్టివ్ రిలీజ్ అయ్యి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడు తున్నాయి. ఇక్కడే భారీ విధ్వంసం సృష్టించే అణు దాడులు చేసే స్ట్రాటజిక్ న్యూక్లియర్ వార్‌హెడ్లను పాక్ నిల్వచేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెలవరించింది. ఈ నేపథ్యంలో ఇక్కడ అణుధార్మికత వెలువడి ఉండవచ్చన్నది ఆ కథనాల సారాంశం. అమెరికాకు చెందిన సిఐఎ మాజీ అధికారి డెరెక్ గ్రాస్మన్ కూడా ఈ వాదనను బలపర్చారు. ఇదే సందర్భంలో పాకిస్తాన్‌లోని ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసిన తర్వాత అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీకి చెందిన న్యూక్లియర్ ఎమర్జెన్సీ సపోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ బి350 ఎంఎంఎస్ పాక్ గగనతలంలోకి వచ్చినట్లు పలు అంతర్జాతీయ వార్తా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఈ విమానం ద్వారా రేడియోధార్మిక యాక్టివిటీని అంచనా వేస్తారు. అణు కర్మాగార ప్రమాదాల తర్వాత రేడియేషన్ లీక్‌లను పర్యవేక్షించడం, రేడియో లాజికల్ సంఘటనల సమయంలో

మిగతా 2వ పేజీలో..

## కేసీఆర్‌కు కాళేశ్వరం కమీషన్ నోటీసుల వెనుక ఉంది వారే!

- తాజాగా ఈ నోటీసులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందన
- కాంగ్రెస్ కమీషన్ల నుంచి ప్రజల దృష్టి మరల్చడంకోసమే నోటీసుల డ్రామా!
- దిక్కుతోచని స్థితిలోజస్టిస్ పీసీఘోష్ కమీషన్ కేసీఆర్‌కు నోటీసులు
- ప్రజా సమస్యలను గాలికి వదిలేసి నోటీసులు ఇవ్వడం పైనే ఫోకస్!
- పాలన చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాల్లో భాగమే!
- ఇదంతా కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న హై డ్రామా మాత్రమే!



ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త : తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటలరాజేందర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే! తాజాగా ఈ నోటీసుల పైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. జస్టిస్ పీసీఘోష్ కమిషన్ దిక్కుతోచని స్థితిలో కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. ఇదంతా కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకమని కేటీఆర్ ఆరోపించారు.

**ప్రజా సమస్యలను గాలికి వదిలేసి నోటీసులు ఇవ్వడం పైనే ఫోకస్!**

హామీల అమలు విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు ఇటువంటిచర్యలకు దిగుతున్నారని, అయినప్పటికీ ఎన్ని నోటీసులు ఇచ్చినా, హామీల అమలు పైన ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి నోటీసులు ఇవ్వడం పైనే ప్రధానంగా ఫోకస్ చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు చట్టాల పైన నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు.

**పాలన చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాల్లో భాగమే!**

పాలన చేతకాక ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకమని, రేవంత్ సర్కార్ కు కమిషన్లు తప్ప పాలన చేతకాదని మండి పడ్డారు. కెసిఆర్ కు నోటీసులు ఇవ్వడం ఓ చిల్లర ప్రయత్నమని ఇలాంటి ఎన్నో నోటీసులు ఇచ్చిన అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్ కమీషన్ల నుంచి ప్రజల దృష్టి మరల్చడంకోసమే నోటీసుల డ్రామా!**

20 శాతం నుంచి 30

మిగతా 2వ పేజీలో..



## కేసీఆర్ ఫామ్ హౌస్‌కు మాజీ మంత్రి ఈటల?

- ఈటల కేసీఆర్ కలిస్తే తెలంగాణ రాష్ట్రంలో బిగ్ బ్లాస్టింగ్ న్యూస్!
- తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు
- తాజాగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు హరీష్ రావు వెళ్లినట్లు వార్తలు
- కాళేశ్వర ప్రాజెక్టు విషయంలో అవినీతి జరిగిందని ప్రత్యేక కమీషన్
- కేసీఆర్‌తో పాటు, ఈటల రాజేందర్ హరీశ్‌రావుకు నోటీసులు
- ఈ నోటీసులపై ఎలా ముందుకు వెళ్లాలనేదానిపై కేసీఆర్‌తో చర్చలు

చెన్నూరి అన్వేషి - ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త : తెలంగాణ రాష్ట్రంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న నేపథ్యం. కాళేశ్వర ప్రాజెక్టు విషయం లో అవినీతి జరిగిందని ప్రత్యేకంగా కమీషన్ ను నియమించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. అయితే ఏడాది పాటు విచారణ చేసిన ఈ కమీషన్ తాజాగా కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు నోటీసులు



జారీ చేసింది. కేసీఆర్ హయాంలోనే ఆ ప్రాజెక్టు కట్టడంతో మొదటగా కేసీఆర్ కు నోటీసులు ఇచ్చిన ఈ కమీషన్ హరీష్ రావు అలాగే ఈటల రాజేందర్ కు కూడా నోటీసులు ఇవ్వడం జరిగింది. దీంతో ఈ ముగ్గురి విచారణ జూన్ 5వ తేదీ నుంచి వరుసగా ఏడో తేదీ వరకు కొనసాగనుంది. అయితే ఈనోటీసులపై ఇప్పటివరకు ముగ్గురు లీడర్లు కూడా స్పందించలేదు. తనకు నోటీసులే రాలేదని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. అప్పట్లో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా హరీష్ రావు ఉన్న నేపథ్యంలో ఆయనకు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న ఈటలకు నోటీసులు ఇచ్చారు. అయితే ఈ నోటీసులో నేపథ్యంలో

మిగతా 2వ పేజీలో..

## తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్

- మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ
- అగ్రనేత, పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు హతం
- ధృవీకరించిన హోంమంత్రి అమిత్ షా
- వచ్చే మార్చి కల్లా మావోయిస్టుల అంతం చేస్తాం
- గణపతి తరవాత బాధ్యతలో చేపట్టిన నంబాల
- కోటిన్నర రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారుల వెల్లడి



బీజాపూర్- నీలగిరివార్త : ఛత్తీస్‌గఢ్ మరోసారి తుపాకీ మోతతో దద్దరిల్లింది. మావోయిస్టులకు భారీ దెబ్బ పడింది. ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సహా మొత్తం 27మంది హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం అంటూ అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన

మిగతా 2వ పేజీలో..



## దేశంలో మళ్లీ కరోనా బెల్స్

- ముంబైలో అత్యధికంగా పాజిటివ్ కేసులు
- జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించిన ప్రభుత్వం

న్యూఢిల్లీ- నీలగిరివార్త : దక్షిణాసియాలో కొవిడ్-19 మళ్లీ విజృంభిస్తోంది. భారత్‌లోనూ కరోనా వైరస్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అయితే, మరణాలు కూడా సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది జనవరి

మిగతా 2వ పేజీలో..




## మహిళా కాంగ్రెస్ చీఫ్ సునీతకు షాక్

**గాంధీభవన్‌లో ధర్నా చేసినందుకు నోటీసులు**

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం తప్పుబట్టింది. 2 లో..

## విశాఖలో యోగా ఇంటర్నేషనల్ డే

- యోగా మన వారసత్వ ప్రక్రియ
- అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఘనత మోడీదే
- సిఎం చంద్రబాబు వెల్లడి



అమరావతి, నీలగిరివార్త : యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖ కేంద్రంగా జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో ప్రధాని మోడీ హాజర వుతారని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేర న్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్ది మందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు. అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు

మిగతా 2వ పేజీలో..

## రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే తీవ్రవాదం మీద పోరాటం చేయడమే

- సీఎం రేవంత్ రెడ్డి
- మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పుష్పాంజలి
- ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలతో భారతదేశం బలమైన ఆర్థిక శక్తి
- రాహుల్ గాంధీని నిందించి మోడీ చేతగానితనంబయటపెట్టుకున్నారు



ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త : భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీని స్మరించుకోడమంటే తీవ్రవాదంమీద పోరాటం చేయడమే అన్నారు. దేశ అభ్యున్నతి కోసం దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు. రాజీవ్ గాంధీ దేశ ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు. గాంధీ కుటుంబం త్యాగాలను తిరస్కరించలేరు. రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని, 18 ఏళ్ల వయస్సు నుంచి యువతకు ఓటు హక్కు కల్పించి ప్రభుత్వ ఏర్పాటులో వారి భాగస్వామ్యాన్ని పెంచారని రేవంత్? అన్నారు. రాజీవ్ గాంధీ దేశ ఆధునికీకరణకు, ముఖ్యంగా సాంకేతిక రంగంలో చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేని వని అన్నారు. సచివాలయం దగ్గర

మిగతా 2వ పేజీలో..

## పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో

- దేశ రహస్యాలు పాక్‌కు చేరవేత
- ట్రావెల్ జో పేరుతో పర్యటనలు
- పాక్ హైకమిషన్ కార్యాలయంలో డానిష్‌తో సంబంధాలు
- జ్యోతి మల్హోత్రా విచారణలో విస్తుపోయే నిజాలు



న్యూఢిల్లీ, నీలగిరివార్త : గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసు దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి చాటింగ్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. అందులో తనని పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలంటూ జ్యోతి కోరడం గమనార్హం. ఐఎస్ఐతో సంబంధాలున్న అలీ హసన్ అనే వ్యక్తితో జ్యోతి నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు అధికారులు తమ దర్యాప్తులో ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. భారత్‌కు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి వీరిద్దరూ చర్చించుకున్నట్లు తేల్చారు. వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సాప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. భారతదేశ అండర్‌కవర్ ఆపరేషన్లకు సంబంధించి సంకేత భాషలో వారి మధ్య సాగిన సంభాషణలు దర్యాప్తు బృందానికి లభించాయి. చాటింగ్ సందర్భంగా 'నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలి' అని జ్యోతి కోరింది. ఇందుకు సంబంధించిన చాటింగ్ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. మరోవైపు పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలు ఉన్నట్లు జ్యోతి అంగీకరించినట్లు తెలిసింది. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్ని ఆమె దర్యాప్తు అధికారుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో డానిష్‌తో తొలిసారి పరిచయం ఏర్పడినట్లు వెల్లడించింది. 'అవును.. పాకిస్థాన్ ఏజెంట్లతో నాకు సంబంధాలున్నాయి' అంటూ విచారణలో సంచలన వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్

మిగతా 2వ పేజీలో..



## హయత్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి వున్న డిసిఎంను ఢీకొన్న కారు
- ప్రమాదంలో ముగ్గురు వ్యక్తుల దుర్మరణం

2 లో..

## తెలంగాణ సెక్రటేరియట్ హౌసింగ్ సొసైటీ పర్సన్ ఇన్‌చార్జ్‌లపై రగడ!

- పదేళ్లుగా సొసైటీకి ఎన్నికలు లేవు
- పర్సన్ ఇన్‌చార్జ్‌లతో కొనసాగింపు
- సొసైటీకి నగరం చుట్టూ మూడు ప్రాంతాల్లో ఉద్యోగులకు భూములు
- తాజాగా ముగ్గురి పేర్ల ప్రతిపాదనతో తెలంగాణ సెక్రటేరియట్ సంఘం
- సెక్రటేరియట్ అసోసియేషన్ లేఖ పరిగణనలోకి తీసుకోని అధికారులు
- సెక్రటేరియట్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ లేఖ పరిగణనలోకి?
- గుర్తింపే లేని అసోసియేషన్‌కు ఎలా పరిగణనలోకి తీసుకున్నారని ప్రశ్నలు

2 లో..



## వేసవి సెలవులు కాదు.. పాక్షిక పనిదినాలు

**వేసవి సెలవులపై సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్ వెల్లడి**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** సుప్రీంకోర్టు వేసవి సెలవులను 'పాక్షిక పనిదినాలుగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవారు బుధవారం నామకరణం చేశారు. మే 23 నుండి జులై వరకు వేసవి సెలవుల కారణంగా సుప్రీంకోర్టు మూసివేయబడుతుంది. అయితే ఈ సెలవులను పాక్షిక పనిదినాలుగా నామకరణం చేస్తున్నట్లు సిజెఐ ప్రకటించారు. కోర్టు సెలవుల మొదటి వారంలో మొదటి ఐదుగురు సీనియర్ జడ్జీలు విచారణ చేపడతారని అన్నారు. సెలవు నెలల్లో మొత్తం 21 బెంచ్‌లు విచారణ చేపడతాయని న్యాయవాదులకు తెలిపారు. అన్నారు. పర్యావరణ సంబంధిత అంశాలపై తన ధర్మాసనం దృష్టి సారిస్తుందని సిజెఐ పేర్కొన్నారు. పెండింగ్ కేసులను తగ్గించేందుకు జడ్జీలు సిద్ధంగా ఉండాలని, సెలవు దినాల్లో అనవసర వాయిదాలు వేయవద్దని, ధర్మాసనానికి సహకరించాలని న్యాయవాదులను ఆయన కోరారు.

## మహిళా కాంగ్రెస్ చీఫ్ సునీతకు షాక్

**గాంధీభవన్‌లో ధర్నా చేసినందుకు నోటీసులు**

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం తప్పు బట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు. సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని.. దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది. కొద్ది రోజుల క్రితం గాంధీభవన్‌లో సునీతా రావు నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతా రావు ధర్నాకు దిగారు. అధికార పార్టీలో ఉంటూ పార్టీ ఆఫీసులో నిరసన చేపట్టడాన్ని అధిష్టానం తీవ్రంగా తప్పుబట్టింది. అలాగే టీపీసీసీ చీఫ్‌పై ఆరోపణలు చేయడాన్ని మహిళా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తప్పుబట్టింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా సునీతారావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసులు జారీ చేశారు.

## రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే తీవ్రవాదం మీద పోరాటం చేయడమే

మొదటి పేజీ తరువాయి

రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుపై ఇదివరకు ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని, తాము అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తీసేస్తామని అన్నారని ప్రస్తావించారు. ఈ విమర్శలను తీవ్రంగా ఖండించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేశారంటూ గాంధీ కుటుంబ చరిత్రను గుర్తు చేశారు. సంకుచిత మనస్తత్వంతో కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు. కానీ, దేశం కోసం త్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం గొప్పతనాన్ని ఎవరూ తిరస్కరించలేరన్నారు. అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగు లో వచ్చినవాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగినప్పుడు అమెరికా మధ్యవర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని అజమాయిషీ అవసరం లేదని చెప్పారు. పహల్గామ్ సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం. రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ ట్రంప్ కి తలొగ్గారు మోడీ రాహుల్ గాంధీని నిందించి చేతగాని తనం బయట పెట్టుకున్నారు. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము.అప్పుడు కిషన్ రెడ్డి ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు.మీ గొప్పలు చెప్పుకోండి మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకో! గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు. వాళ్ళ గురించి ఏం మాట్లాడం. దేశం ఇప్పుడు ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు. దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## దేశంలో మళ్లీ కరోనా బెల్స్

మొదటి పేజీ తరువాయి

నుంచి మహారాష్ట్ర లో ఏకంగా వందకుపైగా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. మొత్తం 6,066 స్వాబ్ టెస్ట్‌లు చేయగా 106 కేసులు పాజిటివ్‌గా తేలినట్లు చెప్పారు. అందులో కేవలం 101 మంది ముంబైకి చెందిన వారే ఉండటం గమనార్హం. మిగిలిన వారు థానే, పూణె, కొల్హాపూర్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 పాజిటివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. వీరిలో 16 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు.

## కేసీఆర్ ఫామ్ హౌస్‌కు మాజీ మంత్రి ఈటల?

మొదటి పేజీ తరువాయి

తాజాగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు హరీష్ రావు వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సందర్భంగానోటీసులపై కేసీఆర్ తో చర్చలు నిర్వహించారట! హరీష్ రావు. అటు ఈటల రాజేందర్ కూడా కేసీఆర్‌తో సమావేశం అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నోటీసులపై ఎలా ముందుకు వెళ్లాలనేదానిపై కేసీఆర్‌తో చర్చించబోతున్నారట.అయితే గతంలో ఇద్దరి మధ్య విభేదాల కారణంగా గులాబీ పార్టీని వీడారు ఈటల రాజేందర్. మరి ఇప్పుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావ ను ఎలా కలుస్తారో? చూడాలి.ఒకవేళ కేసీఆర్ ను ఈటల కలిస్తే తెలంగాణ రాష్ట్రంలో బిగ్ బ్లాస్టింగ్ న్యూస్ అవుతుంది.

## పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో

మొదటి పేజీ తరువాయి

తరపున గూఢచర్యం చేసినట్లు ఆమె అంగీకరించిదని హిసార్ పోలీసు ప్రతినిధి తెలిపారు.ఇటీవల అరెస్ట్ అయిన హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రా, పాకిస్థాన్‌ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు ఒప్పుకుందని, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ మాజీ అధికారి డానిష్‌తో తాను తరచుగా సంప్రదింపులు జరిపిందని ఆమె ఒప్పుకున్నారన్నారు. 'ట్రావెల్ విత్ జో' అనే యూట్యూబ్ ఛానల్ ఉన్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్తాన్ వెళ్లడానికి వీసా పొందడానికి ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌కు వెళ్లినట్లు తెలిపింది. అక్కడ అహ్సన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం ఏర్పడిందని, తన మొబైల్ నంబర్ తీసుకొని తరచుగా అతనితో మాట్లాడేదానినని, రెండుసార్లు పాకిస్థాన్‌కు కూడా వెళ్లానని తెలిపింది.అక్కడ డానిష్ తనకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశాడని, అంతేకాకుండా తన ప్రయాణానికి కూడా ఏర్పాట్లు చేశాడని విచారణలో చెప్పింది.

## హయత్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**రంగారెడ్డి :** హయత్ నగర్ మండలం కుంట్లూరులో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. బుధవారం తెల్లవారుజామున ఆగి ఉన్న డీసీఎంను కారు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలా నికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రెండ్రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజుల పాటు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కోస్తా పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ద్రోణి మరో 12 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, 36 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు. రెండ్రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజుల పాటు కూడా ఈదురుగాలులతో కూడా వర్షాలు పడనున్నాయని అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో పలు జిల్లాలో వర్షం పడే అవకాశం ఉందంటున్నారు. పశ్చిమ, తూర్పు జిలాలకు భారీ వర్షాలు పడతాయని తెలిపారు. అటు తెలంగాణలోనూ పలు రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. 15 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని అధికారులు వెల్లడించారు.

## తెలంగాణ సెక్రటేరియట్ హౌసింగ్ సొసైటీ

# పర్సన్ ఇన్‌చార్జ్‌లపై రగడ!

- పదేళ్లుగా సొసైటీకి ఎన్నికలు లేవు
- పర్సన్ ఇన్‌చార్జ్‌లతో కొనసాగింపు
- సొసైటీకి నగరం చుట్టూ మూడు ప్రాంతాల్లో ఉద్యోగులకు భూములు
- తాజాగా ముగ్గురి పేర్ల ప్రతిపాదనతో తెలంగాణ సెక్రటేరియట్ సంఘం
- సెక్రటేరియట్ అసోసియేషన్ లేఖ పరిగణనలోకి తీసుకోని అధికారులు
- సెక్రటేరియట్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ లేఖ పరిగణనలోకి?
- గుర్తింపే లేని అసోసియేషన్‌కు ఎలా పరిగణనలోకి తీసుకున్నారని ప్రశ్నలు

**చెన్నూరి అన్వేషి -**
**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**



సొసైటీకి నగరంచుట్టూ మూడు కీలక ప్రాంతాల్లో ఉద్యోగులకు భూములు

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత సొసైటీకి ఎన్నికలు నిర్వహించకుండా పర్సన్ ఇన్‌చార్జ్‌లతో పదేళ్లు నెట్టుకొచ్చేశారు. కోర్టుల్లో కేసులు, పునర్విభజన చట్టం అడ్డంకులు వంటి కారణాల మూలంగా ఎన్నికలు జరగలేదు. దీన్ని సాకుగా చూపి పదేళ్లు గతంలో ఎన్నికైన తెలంగాణ సచివాలయ సంఘం పెద్ద ఎన్నికలు జరపలేదనే వాదనలు కూడా ఉన్నాయి. హైదరాబాద్‌లోని ఏపీ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ మ్యుచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ పర్సన్ ఇన్‌చార్జ్‌ల ఎంపికపై రగడ మొదలైంది. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్‌తో ఏమాత్రం సంబంధం లేకుండా ఏ ప్రాతిపదికన ముగ్గురు పర్సన్ ఇన్‌చార్జ్‌లను నియమిస్తారని వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఈ వివాదానికి సంబంధించి వివరాల్లోకివెళ్తే ఉన్నాయి.

**సొసైటీకి నగరంచుట్టూ మూడు కీలక ప్రాంతాల్లో ఉద్యోగులకు భూములు**

ఉమ్మడి రాష్ట్రంలో సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకునేందుకు ఏపీ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ మ్యుచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సొసైటీకి నగరం చుట్టూ మూడు ప్రాంతాల్లో ప్రభుత్వం భూములను కేటాయించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఉద్యోగులను రెండు రాష్ట్రాలకు కేటాయించారు. అయితే ఇంటి స్థలాలు రాష్ట్ర విభజనకు ముందే లాటరీ విధానంలో ఉద్యోగులకు కేటాయిస్తూ అప్పగించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత సొసైటీకి ఎన్నికలు నిర్వహించకుండా పర్సన్ ఇన్‌చార్జ్‌లతో పదేళ్లు నెట్టుకొచ్చేశారు కోర్టుల్లో కేసులు,పునర్విభజన చట్టం అడ్డంకులవంటి కారణాలమూలంగా ఎన్నికలు జరగలేదు. దీన్ని సాకుగా చూపి పదేళ్లు గతంలో ఎన్నికైన తెలంగాణ సచివాలయం సంఘం పెద్ద ఎన్నికలు జరపలేదనే వాదనలు కూడా ఉన్నాయి. కో ఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ ప్రకారం హౌసింగ్ సొసైటీ సభ్యుల హక్కులను కాపాడాల్సిన, సమర్థవంతంగా సేవలు అందించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికార యంత్రాంగంపై ఉంది. మూడేళ్లకు మించి పర్సన్ ఇన్‌చార్జిలను కొనసాగించడానికి అవకాశమే లేదు. ప్రభుత్వ అనుమతితో మరో మూడేళ్లు పొడిగించవచ్చు. హౌసింగ్ సొసైటీ సభ్యుల హక్కులను పరిరక్షించేందుకు, సజావుగా పాలన సాగించేందుకు ముగ్గురిని పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా నియమించాలని బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ఈ నెల 22న వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శికి లేఖ అందచేసింది

**సెక్రటేరియట్ అసోసియేషన్ లేఖ పరిగణనలోకి తీసుకోని అధికారులు**

బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ అందచేసిన లేఖను వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదని అంటున్నారు.కొత్తగా పుట్టుకొచ్చిన బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇచ్చిన లేఖను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర సహకార శాఖ రిజిస్ట్రార్ కు సిఫారసు చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే సెక్రటేరియట్ అసోసియేషన్ నాయకులు కార్యదర్శి వద్దకెళ్లి తీవ్రఅసహనం అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ గుర్తింపు లేని, కేవలం 175 మంది సభ్యులు ఉన్న అసోసియేషన్ లేఖను ఎలా పరిగణనలోకి తీసుకున్నారని ప్రశ్నించారు. సిఫారసు చేసిన మూడు పేర్లను వెనక్కి తీసుకోవాలని, ఆ అసోసియేషన్ కు హక్కు లేదని వివరించారు. గత ప్రభుత్వంలో తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ సిఫారసుతో సాధారణ పరిపాలన విభాగం సెక్షన్ ఆఫీసర్ షేక్ యూసుఫ్ మియా, మరో సెక్షన్ ఆఫీసర్ కే మనోహర్ రావు, ఆర్థిక శాఖలో సెక్షన్ అసిస్టెంట్ ఎస్ ముఖేష్ సింగ్‌ను ఎలా ఎంపిక చేశారని ప్రశ్నించారు. అప్పుడు సిఫారసు చేసిన విధంగానే ఇప్పుడు కూడా తాము ప్రతిపాదించిన ముగ్గురిని పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా నియమించాలని అసోసియేషన్ కోరింది. అయినప్పటికీ సెక్రటరీ వినిపించుకోకపో వడంతో, సెక్రటేరియట్ అసోసియేషన్ కార్యవర్గం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎంవో ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు చేశారు.

## తెలంగాణలో రానున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- రోడ్లపై, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవ కుండా తగిన రక్షణ చర్యలు
- సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వకుండా చూడండి

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**



హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేయడంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఈ మేరకు వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులుకు ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలు పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సీఎం తెలిపారు. ధాన్యం రోడ్లపై ఆరబోస్తే తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

**రోడ్లపై, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు**

ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలక్టర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు అన్నారు.

**సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వకుండా చూడండి**

హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. భారీ వర్షాలతో పాటు కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయడంతో చెట్లు, విద్యుత్ స్థంభాలు విరిగిపడే అవకాశం ఉందని అలాంటివి సంభవిస్తే వెంటనే క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ, పోలీస్?, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాష్ట్రంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. గత రెండు మూడు రోజులుగా ఉదయం నుంచి ఎండవేడితో సతమతం అవుతున్న తెలంగాణ వాసులకు వరుణుడు ఉపశమనాన్ని కలిగించాడు. హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా పలుజిల్లాలో వర్షాలు కురుస్తుండడం తో ప్రజలు ఎండల నుంచి ఉపశమనం పొందుతున్నారు బంగాళాఖాతంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండడంతో ఈ వర్షాలు కురుస్తున్నట్టు తెలుస్తోంది. కాగా మరో రెండ్రోజుల్లో ఈ నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ రు.142 కోట్లు లబ్ధి

మొదటి పేజీ తరువాయి

నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను నిర్వహించారన్న ఫిర్యాదులపై ఈడీ, సీబీఐ దర్యాప్తు చేపట్టగా మధ్యలోనే సీబీఐ దర్యాప్తు ఆగిపోయింది. అయితే ఈడీ మనీలాండరింగ్ పై తిరిగి దర్యాప్తు కొనసాగిస్తున్నది. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను పలుమార్లు విచారించింది. ఈ కేసు లో 2023 నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి నోటీసులు సైతం జారీ చేసింది. ఆయా ఆస్తుల్లో ఉన్నవారిని ఖాళీ చేయాలని పేర్కొంది. అద్దెకు ఉంటున్నవారు ఇకపై తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని తెలిపింది.

## కేసీఆర్‌కు కాళేశ్వరం కమీషన్ నోటీసుల వెనుక ఉంది వారే!

మొదటి పేజీ తరువాయి

శాతం కమీషన్లు ఇవ్వకపోతే తమ ప్రభుత్వ హయాం లో ఏ పనిజరగదని కాంగ్రెస్ ఎమ్మెల్యే లు మంత్రులు బహిరంగంగా చెబుతున్నారని అందుకే తమ అవినీతి కమీషన్ల నుంచి ప్రజల దృష్టి మరల్చడం కోసమే కాళేశ్వరం కమీషన్ నోటీసుల డ్రామా ఆడుతున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.

## విశాఖలో యోగా ఇంటర్నేషనల్ డే

మొదటి పేజీ తరువాయి

తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి (బుధవారం) నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర -2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు. యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 27 జిల్లాలో నెల రోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాగా.. విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేస్తారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూన్ 21న విశాఖ ఆర్‌కే బీచ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని.. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కిరానా హిల్స్ మే క్యాహై?

మొదటి పేజీ తరువాయి

అత్యవసర సేవలకు ఈ విమానాన్ని మోహరిస్తారు. ఈ పరిణామాలు అన్నింటిని లోతుగా విశ్లేషణ జరిపితే భారత్‌పై అణ్వస్త్రాలను ఉపయోగించే ప్రయత్నం పాకిస్తాన్ చేసిన దాఖలాలు కనిపించకపోయినా కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వాయుధ స్థావరం నెలకొన్నట్లు మాత్రం స్పష్టం అవుతుంది. అయితే, అమెరికా ఆదుర్దాగా ఈ విషయంలో స్పందించడం బట్టి చూస్తుంటే ఈ స్థావరం పాకిస్థాన్‌కు చెందింది కాకపోవచ్చని, అమెరికాకు సంబంధించినది కావచ్చనే అనుమానాలు బలంగా వ్యాపిస్తు న్నాయి. కిరానా హిల్స్‌కు సంబంధించిన చిత్రాలను గూగుల్‌లో వెడల్పుగా చేసి చూస్తుంటే అక్కడ భూగర్భంలో భారీ స్థావరాలు ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఒక చిత్రంలో 2019 అక్టోబర్‌లో పాకిస్తాన్‌లోని కిరానా హిల్స్‌లోని అటువంటి అణు బంకర్లలో ఒకదానిలోకి ఏదో ఒకటి తీసుకువెళుతున్న దృశ్యం కనిపిస్తుంది. సుమారు 150 విశాలమైన బంకర్లు ఉన్నట్లు, ఒకొక్క బంకర్ ద్వారమే 120 మీటర్ల వరకు ఉన్నట్లు చిత్రాలు కనిపిస్తున్నాయి. ఆ బంకర్లు బలమైన లోహాలతో తయారు చేసి ఉండవ చ్చని, వాటిని ఇసుకతో కప్పి, చెట్లు వచ్చే విధంగా చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రపంచంలో బహుశా మరెక్కడా ఇంతటి భారీ బంకర్లు, విశాలమైన ప్రాంగణాలలో సైనికు లకు లేకపోవచ్చని కూడా అంచనా వేస్తు న్నా రు. అంతటి భారీ బంకర్లను నిర్మించే సామ ర్థ్యం, ఆర్థికంగా వెసులుబాటు పాకిస్తాన్‌కు ఉండే అవకాశం లేదని, అమెరికా స్వయంగా తన సైనిక ప్రయోజనాలకోసం నిర్మించుకొని ఉండవచ్చనే అనుమానాలు కూడా ఈ సందర్భంగా కలుగుతున్నాయి.పైగా, వ్యూహాత్మకంగా కిరానా హిల్స్ భౌగోళిక ప్రాంతం నెలకొన్న ప్రాధాన్యత కూడా ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రపంచంలో అమెరికా తర్వాత అతి పెద్ద సైన్యం కలి గిన రష్యా, చైనా దేశాలు ఇక్కడకు సమీపం లో ఉన్నాయి. ఇక్కడి నుండి దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలపై క్షిపణులు, అణ్వస్త్రాలను ప్రయోగించేందుకు సౌలభ్యంగా ఉంటుంది. ముఖ్యంగా ప్లూటోనియం డర్టీ బాంబులను ఉపయోగించి మొత్తం భారతదేశపు సామర్థ్యంపై రేడియేషన్ ప్రభావం కలిగించే అవకాశం ఉంటుంది. అంటే సగానికి పైగా ప్రపంచంపై సైనికంగా ఆధిపత్యం వహించేందుకు వ్యూహాత్మకంగా అనుకూలంగా ఉండే ప్రాంతంగా రక్షణ రంగ నిపుణులు భావిస్తున్నారు.మరోవంక, తమ దేశ అణ్వస్త్రాలపై భారత్ దాడి చేసిందని ఒప్పుకుంటే అంతర్జాతీయ వేదికపై తమ పరువు పోతుందన్న ఆలోచనలో దాయాది దేశం ఉన్నట్లు నిపుణులు అంటున్నారు. అంతేకాదు, ఈ అంశంపై దేశ ప్రజలకు కూడా సమాధానం చెప్పాల్సి వస్తుందని పాకిస్తాన్ భయపడి ఉండొచ్చని విశ్లేష ణలు వెలువడుతున్నాయి. ఎందుకంటే, న్యూక్లి యర్ వార్‌హెడ్స్ కూడా రక్షించుకోలేనంత శక్తిహీనంగా పాలకులు తయారయ్యారని స్వదేశంలోనే ఇబ్బందికర పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. దానితో కిరానా హిల్స్‌లో వాస్తవ పరిస్థితిని ప్రపంచానికి తెలియకుండా దాచిపెడుతున్నట్లు తెలుస్తోంది. అందుకనే కిరానా హిల్స్‌లో అణ్వస్త్రాలు ఉన్నాయనే కథనాలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఈ కథనాలపై పాకిస్తాన్‌తో పాటు అమెరికా, చైనా, రష్యా వంటి దేశాలు సహితం మౌనం వహిస్తూ ఉండటం గమనార్హం. భారత్ కేవలం పాకిస్తాన్ అణ్వస్త్రాలు ప్రయోగించే ప్రయత్నం చేయలేదని మాత్రమే చెప్పింది గాని, అక్కడ అటువంటి ఆయుధాలు లేవని మాత్రం చెప్పడం లేదు. పైగా ఈ పరిణామా లపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేస్తూ ఆ దేశంలోని అణ్వస్త్రాలను ఐఎ ఇఎ పర్యవేక్షణ కిందకు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి నిలయంగా ఉన్న దేశంలో అణ్వస్త్రాలు ప్రపంచ శాంతికి ప్రమాదకారి కాగలవని ఆయన హెచ్చరిం చారు. కానీ, ఆయన వ్యక్తం చేసిన ఆందోళన లపై పాకిస్తాన్ సైతం స్పందించే ప్రయత్నం చేయడం లేదు. ఈ విషయమై ఇప్పటి వరకు తాము అణ్వస్త్రం గల దేశం అంటూ భారత్‌ను బెదిరిస్తూ వస్తున్న పాకిస్తాన్ తాజా ఘటనలతో వాటిని నేలమట్టం చేయగల సామర్థ్యం భార త్‌కు ఉందనే సంకేతం ఇచ్చినట్లయింది. పాకి స్తాన్‌కు అణుదాడి ఆలోచన వచ్చేలోపే ఆ స్థావ రాలను నామరూపాల్లేకుండా చేస్తామన్న సంకేతాలను భారత్ ఇచ్చినట్టు కావడంతో భారత్ చేసిన ఈ హెచ్చరికను పాకిస్తాన్ బహి రం గంగా ఒప్పుకోలేక మౌనం పాటిస్తుందా? అనే అనుమానం కూడా కలుగుతోంది.

## తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్

మొదటి పేజీ తరువాయి

నేత మృతి చెందడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో భద్రతా దళాలకు అభినందనలు తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్దాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# ఈ ఖనిజాలు అందితే ఆరోగ్యం సూపర్..

**మన ఆరోగ్యం బాగుండాలంటే రోజూ తినే ఆహారంలో ఎన్నో రకాల పోషకాలు ఉండాల్సిందే. ఆహారంలోని కార్బోహైడ్రేట్లు, కొవ్వులు శక్తినిచ్చినా.. మన శరీరంలోని అన్ని అవయవాలు సరిగా పనిచేయాలంటే విటమిన్లు, ప్రొటీన్లు, అమైనో ఆమ్లాల వంటి పోషకాలు కూడా అందాలి. వీటితోపాటు కొన్ని ఖనిజ లవణాలూ శరీరానికి అత్యవసరం. వాటిలోనూ స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు లేదా ట్రేస్ మినరల్స్ అని రెండు రకాలు. కాల్షియం, సోడియం, పొటాషియం, క్లోరిన్ (క్లోరైడ్), మెగ్నీషియం, ఫాస్పేట్ లు స్థూల పోషకాలు. శరీరంలో ఎముకలు, కండరాలు, గుండె, మెదడుల పనితీరు స్థూల పోషకాలపై ఆధారపడి ఉంటుంది. ఇక క్రోమియం, కాపర్, ఫ్లోరైడ్, అయోడిన్, ఐరన్, మాంగనీస్, మాలిబ్డినమ్, సెలీనియం, జింక్ లు సూక్ష్మ పోషకాలు లేదా ట్రేస్ మినరల్స్. ఇందులో క్రోమియం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు సాధారణంగా ఉండేందుకు తోడ్పడుతుంది. మిగతా ట్రేస్ మినరల్స్ అన్నీ శరీరంలో హార్మోన్లు, ఎంజైములు తయారీకి అవసరం. మరి ఈ ఖనిజ లవణాలు ఏమిటి, వేటి నుంచి అవి లభిస్తాయి, లోపిస్తే వచ్చే సమస్యలేమిటి, ఎలాంటి జాగ్రత్తలు చేపట్టాలో తెలుసుకుందాం.. రోజూ అందాల్సిందే.. ఖనిజ లవణాలన్నీ తక్కువ స్థాయిలోనే అయినా శరీరానికి అత్యంత అవసరం.**

అంతేకాదు ఇవి రోజూ శరీరానికి అందాల్సిందే. లేకపోతే మనకు ఎన్నో రకాల అనారోగ్యాలు, వ్యాధులు కలుగుతాయి. సాధారణంగా ఈ ఖనిజ లవణాలన్నీ మనం తీసుకునే ఆహారం ద్వారానే లభిస్తాయి. పోషకాహారం తీసుకునేవారిలో ఖనిజ లవణాల లోపం ఏర్పడే అవకాశం తక్కువ. కాల్షియం, అయోడిన్, ఐరన్ ల లోపం మాత్రం ఎక్కువగా కనిపిస్తుంటుంది. అంతేగాకుండా ఎప్పుడూ ఒకే రకమైన ఆహారం తీసుకోవడం లేదా కొన్ని రకాల ఆహారానికి పూర్తిగా దూరంగా ఉండడం వల్ల కూడా ఖనిజ లవణాల లోపం ఏర్పడుతుంది. ఉదాహరణకు గుడ్లు, పాల పదార్థాలు, శాకాహారం మాత్రమే తీసుకునే వారిలో ఐరన్ లోపిస్తుంది. ఇక శిశువులకు ఖనిజ లవణాల అవసరం ఎక్కువ. ఎందుకంటే వారిలో పెరుగుదల వేగం ఎక్కువగా ఉంటుంది. ఖనిజ లవణాలేవైనా ఒక పరిమిత స్థాయికి మించి సప్లిమెంట్ల రూపంలో తీసుకుంటే అవి శరీరానికి విషంగా పరిణమించే ప్రమాదం ఉంటుంది. అందువల్ల వీటి లోపం ఏర్పడినవారు తప్పనిసరిగా వైద్యుల పర్యవేక్షణలో, వారు సూచించిన మోతాదుల్లోనే వినియోగించాలి.

స్థూల ఖనిజాలు

ప్రాణాధారం

.. ఖనిజ లవణాలు శరీరానికి ప్రాణాధారం. ఇవి కణాల లోపలి నుంచి శరీరం మొత్తం మీద వివిధ ద్రవ పదార్థాల స్థితిని కాపాడుతాయి. ఈ ఖనిజ లవణాలతో తయారయే ఎలక్ట్రోలైట్లు నాడులు, కండరాల పనితీరును నియంత్రిస్తాయి. శరీరంలో ఆమ్లయుత-క్షారయుత పరిస్థితిని సమతుల్యం చేస్తాయి. ఒకవేళ ఖనిజ లవణాల లోపం ఏర్పడితే ఎలక్ట్రోలైట్లు తగ్గిపోయి.. శరీరంలో నీటి శాతం పడిపోతుంది. కండరాలు, నాడుల పనితీరు దెబ్బతింటుంది. ఇది చివరికి మరణానికి కూడా దారితీసే అవకాశం ఉంటుంది. ఈ ఖనిజ లవణాల లోపాన్ని రక్త, మూత్ర పరీక్షల ద్వారా గుర్తించవచ్చు. ఎముకలు, కండరాలకు కాల్షియం.. శరీరంలో ఎముకలు, దంతాలు ఏర్పడడానికి, ఎముకలు బలహీనం కాకుండా ఉండడానికి, విరిగిన ఎముకలు అతుక్కోవడానికి ఇది తోడ్పడుతుంది. గాయాలైనప్పుడు రక్తం గడ్డకట్టడానికి, కండరాల పనితీరు సరిగా ఉండడానికి కాల్షియం, గుండె సరిగా కొట్టుకోవడానికి, శరీరంలో చాలా రకాల ఎంజైములు సరిగా పనిచేయడానికి కూడా కాల్షియం అత్యవసరం. శరీరానికి తగిన మోతాదులో కాల్షియం అందకపోతే రక్తంలో కాల్షియం లోపిస్తుంది. దాంతో శరీరం ఎముకల నుంచి కాల్షియంను రక్తంలోకి తరలిస్తుంది. దీనినే 'హైపోకాల్సిమియా' అంటారు. దీంతో ఎముకలు బలహీన పడి 'ఆస్టియోపోరోసిస్' సమస్య తలెత్తుతుంది. చిన్నపాటి దెబ్బలు, ప్రమాదాలకే విరిగిపోతాయి. మనిషి శరీర బరువులో 1.5 నుంచి 2 శాతం దాకా కాల్షియం ఉంటుంది. కాల్షియం ఎక్కువగా పాలు, పాల పదార్థాలు, మాంసం, గుడ్లు వంటి పదార్థాల్లో లభిస్తుంది. సాధారణ వ్యక్తులకు రోజుకు 1,000 మిల్లీగ్రాములు, 50 ఏళ్లు పైబడిన వారికి 1,200 మిల్లీగ్రాముల కాల్షియం అవసరం. ఇది రోజుకు 2,500 మిల్లీగ్రాములకు మించి తీసుకుంటే శరీరానికి విషపూరితంగా మారుతుంది. శరీరంలో కాల్షియం స్థాయి ఎక్కువైతే 'హైపర్ కాల్సిమియా' సమస్య తలెత్తుతుంది.

దానివల్ల అజీర్తి, విపరీతమైన దాహం, కడుపునొప్పి, ఆకలి మందగించడం, మూత్రం ఎక్కువగా రావడం, గందరగోళపడడం వంటి మానసిక సమస్యలు తలెత్తుతాయి. చివరికి కోమాలోకి వెళ్లి మరణం కూడా సంభవించే అవకాశం ఉంటుంది. కణాలకు, శరీర సమతుల్యతకు సోడియం .. నాడులు, కండరాలు సరిగా పనిచేయడానికి, శరీరంలో ద్రవాల సమతుల్యతకు సోడియం అత్యవసరం. రక్తంలోను, కణాల చుట్టూ ఉండే ద్రవం (ఫ్లూయిడ్)లోను సోడియం ఉంటుంది. ఇది గ్లూకోజ్, నీరు, అమైనో ఆమ్లాల రవాణాలో తోడ్పడుతుంది. సాధారణంగా సోడియం లోపం ఏర్పడడం అరుదు. శరీరం నుంచి ద్రవాలు విపరీతంగా వెళ్లిపోయే డీహైడ్రేషన్ (అతి మూత్రం, వాంతులు, విరేచనాలు, విపరీతంగా చెమట పట్టడం వంటివి), కిడ్నీలు దెబ్బతినడం, శరీరంపై తీవ్రంగా కాలిన గాయాలు కావడం వంటి పరిస్థితుల్లో శరీరంలో సోడియం లోపం ఏర్పడుతుంది. దీనివల్ల కండరాల వణుకు, బిగుసుకుపోవడం, గందరగోళం, స్పృహ తప్పిపోవడం వంటి ప్రమాదాలు ఏర్పడుతాయి. ఈ పరిస్థితి మరీ తీవ్రమైతే కోమాలోకి వెళ్లిపోతారు, మరణం కూడా సంభవించవచ్చు. ఎలక్ట్రోలైట్లు ఎక్కువగా ఉండే ద్రవాలను తీసుకోవడం ద్వారా, సోడియం ద్రవాన్ని నరాల ద్వారా ఎక్కించడం ద్వారా లోపాన్ని అధిగమించవచ్చు. అయితే సోడియం ఎక్కువగా తీసుకోవడం వల్ల చాలా సమస్యలు తలెత్తుతాయి. రక్తంలో ద్రవాల శాతం పెరిగి రక్తపోటుకు దారితీస్తుంది. గుండెపోటు, కడుపులో కేన్సర్, కిడ్నీ వ్యాధులు, కాలేయ సమస్యలు తలెత్తుతాయి. సోడియం ఖనిజానికి ప్రధానమైన వనరు ఉప్పు. మాంసం, వెన్న, ఆలివ్, మొక్కజొన్న, బంగాళదుంపల్లో కూడా ఇది లభిస్తుంది. సాధారణ వ్యక్తులకు రోజుకు 1,000 మిల్లీగ్రాముల సోడియం అవసరం. దీనిని రోజుకు 2,400 మిల్లీగ్రాములకు మించి తీసుకుంటే శరీరానికి విషపూరితంగా మారుతుంది. ప్రస్తుతం మారిన ఆహార అలవాట్ల కారణంగా శరీరానికి అందే సోడియం శాతం చాలా ఎక్కువగా ఉంటోంది. ముఖ్యంగా రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలోని ఆహార పదార్థాలు, బేకరీల్లోని జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్, ఇంట్లోనూ ఉప్పు అధికంగా వినియోగించడం వంటివాటి వల్ల అధికంగా సోడియం అందుతోంది. ఇది ఎన్నో సమస్యలకు దారితీస్తుంది. మెదడు, కండరాల ఆరోగ్యానికి పొటాషియం శరీరారానికి అత్యంత అవసరమైన పోషకాల్లో పొటాషియం ప్రధానమైనది. ముఖ్యంగా నాడులు, కండరాలు సక్రమంగా పనిచేయాలంటే శరీరానికి తగిన మోతాదులో పొటాషియం అందాల్సిందే. అంతేకాదు గుండె జబ్బుల నివారణ, రక్తపోటు నియంత్రణలోనూ ఇది కీలకం. ఎముకలు దృఢంగా ఉండడానికి, మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నిరోధించడానికి తోడ్పడుతుంది. శరీరంలో ఉండే పొటాషియంలో చాలా వరకు కణాల అంతర్భాగంలో ఉంటుంది. పొటాషియం స్థాయిలు బాగా పెరిగినా.. బాగా తగ్గినా కూడా ఇబ్బందే. దీనివల్ల గుండెపోటు వచ్చే ప్రమాదమూ ఉంటుంది. పొటాషియం లోపం వల్ల కండరాలు బలహీనమైపోతాయి. అది తీవ్రమైతే పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంటుంది. హైపర్ థైరాయిడిజం సమస్య తలెత్తుతుంది.

పాలు, అరటిపండ్లు, టామాటా, నారింజ, పుచ్చకాయ, బంగాళదుంప, చిలగడదుంప, పాలకూర, ఆకుపచ్చని కూరగాయలు, బఠాణీ, చిక్కుడు వంటి గింజలు, ఓఆర్ఎస్ పౌడర్ వంటి ఎలక్ట్రోలైట్ ద్రవాల్లో పొటాషియం ఎక్కువగా లభిస్తుంది. ఇది సాధారణ వ్యక్తులకు రోజుకు 3.5 గ్రాముల వరకు అవసరం. చిన్న పిల్లలు, గర్భిణులకు మరింత ఎక్కువగా అంటే 4.7 గ్రాముల వరకు అందాలి. అయితే దీర్ఘకాలం పాటు పొటాషియం ఎక్కువ మోతాదులో అందడం వల్ల గుండెకు చేటు కలుగుతుంది. రక్త పరీక్షల ద్వారా శరీరంలో పొటాషియం స్థాయిలను తెలుసుకోవచ్చు. బీడీలు, సిగరెట్లు, ఖైనీల వంటి పొగాకు ఉత్పత్తులు, ఆల్కాహాల్ కారణంగా.. సరైన పోషకాహారం తీసుకోకపోవడం, కొన్ని రకాల మందుల వినియోగం వల్ల శరీరంలో పొటాషియం లోపం ఏర్పడుతుంది. దీనిని హైపోకాలేమియా అంటారు. లోపం ఉన్నవారు ఆహారంలో మార్పులు, సప్లిమెంట్ల ద్వారా తీసుకోవచ్చు. ఇక మూత్ర పిండాలు దెబ్బతినడం, కొన్ని రకాల మందులు, అధికంగా పొటాషియం ఉండే ఆహారం తీసుకోవడం వంటి కారణాల వల్ల శరీరంలో పొటాషియం స్థాయి పరిమితికి మించి పెరుగుతుంది. దీనివల్ల కండరాల బలహీనత, గుండె కొట్టుకునే వేగంలో మార్పులు, చివరికి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. రక్తపోటు నియంత్రణకు క్లోరిన్ (క్లోరైడ్) : శరీరంలో ద్రవాల స్థితిని సమతూకంగా ఉంచేందుకు క్లోరైడ్ అత్యవసరం. అంతేగాకుండా కండరాల పనితీరుకు, రక్త పోటును నియంత్రణలో ఉంచడానికి ఇది తోడ్పడుతుంది. అయితే సాధారణంగా క్లోరైడ్ లోపం ఏర్పడడం చాలా అరుదు. ఎందుకంటే మనం నిత్యం ఉపయోగించే అన్ని రకాల ఆహార పదార్థాల్లోనూ ఉప్పును వినియోగిస్తాం. దాని నుంచి తగిన మోతాదులో క్లోరైడ్ అందుతుంది. క్లోరైడ్ కు ప్రధాన వనరు మనం సాధారణంగా వినియోగించే ఉప్పు. దీంతోపాటు వెన్న, ఆలివ్, మొక్కజొన్న బ్రెడ్, ఆలూ చిప్స్ వంటి ప్రాసెస్డ్ ఆహారం, మాంసంలోనూ లభిస్తుంది. సాధారణ వ్యక్తులకు రోజుకు ఒక గ్రాము (1000 మిల్లీగ్రాముల) క్లోరైడ్ అవసరం. క్లోరిన్ స్వతహాగా విషపూరితమైన పదార్థం. అది పరిమితికి మించితే ప్రమాదకరంగా మారుతుంది. అయితే ఆహారం ద్వారా అధికంగా అందే క్లోరిన్ ను శరీరం ఎప్పటికప్పుడు విసర్జిస్తూ ఉంటుంది.

ఎదుగుదలకు తోడ్పడే మెగ్నీషియం .. శరీరంలో ఎముకలు, దంతాల నిర్మాణానికి.. నాడులు, కండరాల పనితీరు సరిగా ఉండడానికి మెగ్నీషియం అత్యవసరం. ముఖ్యంగా శరీరంలో వివిధ అవయవాలు విడుదల చేసే ఎంజైములు క్రియాశీలం కావడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది.





# తరచూ అలెర్జీ సమస్యలు... ఎందుకని?

ఈ రోజుల్లో ఎక్కడ చూసినా... అలెర్జీ అన్న పదం వినిపిస్తూనే ఉంటుంది. మన చుట్టూ ఉన్న వారిలో చాలా మందిలో ఈ సమస్య కనిపిస్తుంది. తుమ్ములు, దగ్గు, ముక్కు కారటం, దురదలు ఇలా అలెర్జీ వలన కనిపించే లక్షణాలు, సమస్యలు చాలా మందికి అనుభవమే. ప్రపంచ వ్యాప్తంగా 10 నుంచి 30 శాతం మంది వరకు అలెర్జీ బాధితులే. ఆధునిక కాలంలో బాగా విస్తరించిపోయిన ఈ సమస్య గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

అలెర్జీ అంటే ఏంటి...? ఆహారం, పుప్పొడి రేణువులు, దుమ్ములోని పురుగులు (డస్ట్ మైట్స్), మందులు, ఇలా ఎన్నో వాటి వల్ల ఈ సమస్య వస్తుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ అన్నది మన శరీరంలో అతి క్లిష్టమైన వ్యవస్థ. వైరస్, బ్యాక్టీరియా, టాక్సిన్ల (ఫారిన్ సబ్ స్టాన్స్/ఫారిన్ ఇన్వేడర్స్) నుంచి మన శరీరాన్ని కాపాడుతూ ఉండే వ్యవస్థ. అలెర్జీ కారకాలు మన శరీరంలోకి చొరబడడం ఆలస్యం వీటిని హానికారకాలుగా గుర్తించిన ఆ క్షణమే రోగ నిరోధక వ్యవస్థ వాటిపై దాడి మొదలు పెడతుంది.



ఉదాహరణకు ఓ పుప్పొడి రేణువు (అలెర్జీ కారకం) మన శరీరంలోకి ప్రవేశించిందనుకోండి. అప్పుడు రోగ నిరోధక వ్యవస్థ ఆ పుప్పొడి ఎక్కడ ఉందో గుర్తిస్తుంది. దానిపై పోరాడేందుకు యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంది. ఈ యాంటీ బాడీలనే ఇమ్యునోగ్లోబులిన్లు (వీటిలోనూ ఐజీఈ, ఐజీజీ, ఐజీఎం, ఐజీఏ రకాలున్నాయి) అంటారు. ఈ యాంటీబాడీలు కణాల్లోకి ప్రయాణం చేసి పుప్పొడిపై దాడికి గాను రసాయనాలను విడుదల చేస్తాయి. ఇవే అలెర్జీ రియాక్షన్ కు కారణం అవుతాయి. ఈ రియాక్షన్ ముక్కు, ముక్కు నాసికా కుహరములలోను, గొంతు, ఊపిరితిత్తులు, చెవులు, కడుపు, చర్మంలోపల లక్షణాలకు దారితీస్తుంది. కొన్ని పదార్థాలే ఎందుకు అలెర్జీకి దారితీస్తాయి, వేరేవి ఎందుకు కారణం కావన్న దానికి ఇంత వరకు కచ్చితమైన కారణాలు నిర్ధారణ కాలేదు. అలాగే, కొందరు అలెర్జీకి లోనైతే, అవే కారకాలు మరికొందరిలో అలెర్జీకి దారితీయకపోవడం వెనుకనున్న కారణాలను కూడా పరిశోధనలు ఇతమిద్ధంగా తేల్చలేదు.

అలెర్జిక్ రైనైటిస్ (ముక్కు కారటం), అలెర్జిక్ కంజెంక్టివైటిస్ (కంటి దురదలు, అలెర్జీలు), అలెర్జిక్ ఆస్తమా, యుర్టికేరియా (హైవ్స్), ఫుడ్ అలెర్జీలు. ఇవి అతి సాధారణంగా, ఎక్కువగా కనిపించే అలెర్జీలు. అలెర్జీ కారకాలను గాలి ద్వారా పీల్చవచ్చు. ఆహారం ద్వారా కడుపులోకి తీసుకోవచ్చు. మందులు లేదా పురుగు కాటు ద్వారా చర్మం ద్వారా శరీరంలోకి ప్రవేశించొచ్చు. ఏ మార్గం ద్వారా శరీరంలోకి ప్రవేశించాయన్నదాన్ని బట్టి అలెర్జీ లక్షణాలు కనిపిస్తాయి. ఉదాహరణకు ఆహారంలో అలర్జీ కారకాలుంటే దాన్ని తీసుకున్నప్పుడు విడుదలయ్యే మీడియేటర్స్ చర్మంపై దద్దుర్లకు కారణమవుతాయి. అలెర్జిక్ రైనైటిస్ : అలెర్జిక్ వ్యాధుల్లో ఎక్కువగా కనిపించే సమస్య ఇది. కాలానుగుణంగా లేదా ఎప్పుడూ ఉండొచ్చు. దీన్ని హేఫీవర్ అని కూడా అంటుంటారు. అదే పనిగా తుమ్ములు, ముక్కు కారటం, ముక్కులు మూసుకుపోవడం, ముక్కులో, కళ్లల్లో, నోటి పై భాగంలో దురద ఉంటుంది. ఈ సమస్య ఎప్పుడూ వేధిస్తుంటే ఇంట్లో ఉండే డస్ట్ మైట్స్, పెంపుడు జంతువులు, బూజు కారణం కావొచ్చు. ప్రధానంగా గాలిలో చేరిన అలెర్జీ కారకాలు శ్వాస తీసుకునే సమయంలో ముక్కుల్లో చేరడం వల్ల ఈ సమస్య నిరంతరం వేధిస్తుంటుంది. అలెర్జీ కారకాలు ముక్కులోపలికి చేరిన తర్వాత కణజాలం వాపునకు గురవుతుంది. ఈ అలెర్జీకి కళ్లు, చెవులు, సైనస్ తోనూ సంబంధం ఉంటుంది. యుర్టికేరియా (దద్దుర్లు) : చర్మంపై ఎర్రటి దద్దుర్లు కనిపిస్తాయి. పెద్దగా లేదా చిన్నగా ఉండొచ్చు. దురద ఉంటుంది. కొన్ని రకాల ఆహార పదార్థాలు, మందుల వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. చిన్నారుల్లో వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా రావచ్చు. అలెర్జిక్ కంజెంక్టివైటిస్ : అలెర్జీ కారకాలకు కళ్లు స్పందించినప్పుడు ఏర్పడే లక్షణాలు కళ్లు ఎర్రబారడం, దురద, వాపు. నీరు కారడం, కనుగుడ్డు చుట్టుపక్కల, కను రెప్పల లోపలి వైపు భాగంలో వాపు, మంట వుంటాయి. ఆస్తమా : ఆస్తమా అన్నది దీర్ఘకాలిక, ఎడతెగని ఊపిరితిత్తుల సమస్య. దగ్గు, ఛాతీ బిగపట్టినట్టు ఉండడం, శ్వాస సరిగా తీసుకోలేకపోవడం, పిల్లికూతలు తదితర లక్షణాలు కనిపిస్తాయి.

ఆస్తమా లక్షణాల్లో శ్వాస నాళా ల్లో వాపు వచ్చి అవి కుచించుకుపోతా యి. దాంతో శ్వాస కష్టంగా అనిపిస్తుంది. ఆస్తమా సమస్య ఉన్న 78 శాతం మందిలో అలెర్జిక్ రైనైటిస్ కూడా ఉంటుంది. ఈ రెండింటికీ ఒకదానితో ఒకటి సంబంధం ఉంది. ఎక్కువ మందిలో అలెర్జిక్ రైనైటిస్ తోనే మొదలై ఆస్తమాగా మారుతుంది. ఆస్తమా ఉన్న వారికి శ్వాసకోస ఇన్ఫెక్షన్లు వస్తే పరిస్థితి మరింత తీవ్రతరం అవుతుంది.

ఫుడ్ అలెర్జీ : ఫుడ్ అలెర్జీ ఉన్న వారికి కొన్ని రకాల ఆహార పదార్థాలు సరిపడవు. దీంతో ఆ పదార్థాలు తీసుకున్నప్పుడు అందులో ఉండే అలెర్జీ కారకాలపై పోరాడేందుకు రోగ నిరోధక వ్యవస్థ స్పందిస్తుంది. ఆవు పాలు, గుడ్లు, వేరు శనగ, గోధుమ, సోయా, చేపలు, షెల్ ఫిష్, నట్స్ లో ఉండే కాంపోనెంట్స్ వల్ల ఫుడ్ అలెర్జీలు వచ్చే అవకాశం ఉంది. యాంటీబయోటిక్స్ (పెన్సిలిన్), యాస్పిరిన్, ఐబూప్రోఫెన్ తరహా యాంటీ ఇన్ఫ్లమ్మేటరీ ఔషధాల వల్ల కూడా అలెర్జిక్ రియాక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది.

సైనసైటిస్ :నాసికా కుహరములలో (ముక్కుకు అనుసంధానంగా ముక్కు పక్క న కంటి కింద భాగంలో ఉండేవి) వాపునే సైనసైటిస్ అంటారు. సైనసైటిస్ సమస్యలో ఇలా వాపు కారణంగా రంధ్రాలు మూసుకుపోతాయి. అవి ఫ్లూయిడ్ తో పూడుకుపోతాయి. అప్పుడు క్రిములు వృద్ధి చెంది ఇన్ఫెక్షన్ కు దారితీస్తాయి. తలనొప్పి, ముక్కు భాగంలో నొప్పి, ముక్కు కారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

తీవ్రమైన అలెర్జిక్ రియాక్షన్స్ : అనాఫిలాక్సిస్ అనేది తీవ్రమైన ప్రాణాంతక అలెర్జిక్ రియాక్షన్. ఆహార పదార్థాలు, పురుగులు కుట్టడం, మందుల వల్ల ఈ రియాక్షన్ రావచ్చు. ఒకే సమయంలో ఒకటికి మించిన ప్రాంతాల్లో ఈ రియాక్షన్ వచ్చే అవకాశాలూ ఉన్నాయి. వేడిగా ఉండడం, ఎర్రబారడం, ఎర్రగా ర్యాష్ ఉండి దురద పెట్టడం, శ్వాస సమస్య, గొంతు పట్టేసినట్టు ఉండడం, ఆందోళన, వాంతులు, డయేరియా, తిమ్మిర్లు వంటివి కనిపిస్తాయి. కొందరిలో రక్తపోటు పడిపోయి షాక్ కు లోను కావచ్చు. ఈ రియాక్షన్ కు వెంటనే చికిత్స ఇప్పించాలి. లేకుంటే ప్రాణాంతకం అవుతుంది.



అలెర్జీలు కనిపిస్తే ఏం చేయాలి...? అలెర్జీ సమస్యలు కనిపిస్తే ఇమ్యునాలజిస్ట్ లేదా ఎండీని సంప్రదించాలి. కుటుంబ ఆరోగ్య చరిత్ర, శారీరక పరిశీలన, చర్మ పరీక్ష, రక్త పరీక్షల ద్వారా వైద్యులు అలెర్జీ కారకాలను గుర్తిస్తారు. ఆ తర్వాత దాన్ని కంట్రోల్ చేసేందుకు ట్రీట్ మెంట్ కు ప్లాన్ చేస్తారు. ఇంజెక్షన్లు, టాబ్లెట్లు సూచించవచ్చు. యాంటీ హిస్టామిన్స్, నాసల్ యాంటీ హిస్టామిన్స్, నాసల్ కార్టికోస్టెరాయిడ్ డ్రాప్స్, ఆస్తమాలో ఇన్ హేలర్స్, ఓరల్ స్టెరాయిడ్స్ ఇలా మందులు సూచిస్తారు. ఇవి కూడా దీర్ఘకాలం పాటు వాడాల్సి ఉంటుంది. దాదాపు చాలా రకాల అలెర్జీలకి శాశ్వత నిర్మూలన లేదు. వాటిని అదుపు చేయడం వరకే చికిత్స. అలెర్జీలకు సమర్థవంతమైన చికిత్స కోసం ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. కానీ, ఇంతవరకూ వాటిని పూర్తిగా నిర్మూలించే సమర్థవంతమైన చికిత్సలు సాధ్యం కాలేదు. పిల్లల్లో ఆహారం, మందుల పరంగా ఉన్న అలెర్జీలు తర్వాత కాలంలో వాటంతట అవే కనుమరుగు అయ్యే అవకాశం ఉంటుంది.

ఎవరికి రిస్క్ : అలెర్జీలు ఏ వయసులోనయినా రావచ్చు. ఆహార పరమైన అలెర్జీలు మాత్రం చిన్న వయసులోనే మొదలవుతాయి. కుటుంబ చరిత్ర, జెనెటిక్స్ ప్రధాన పాత్ర పోషిస్తాయి. తల్లిదండ్రులకు అలెర్జీలు ఉంటే పిల్లలకూ అవి రావడానికి ఎక్కువ అవకాశాలుంటాయి. సహజంగా జన్మించడం కాకుండా, సిజేరియన్ ద్వారా పుట్టిన పిల్లలకు అలెర్జీల రిస్క్ ఎక్కువగా ఉంటుంది. నివారణ : పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి. ఇది ఈ రోజు దాదాపుగా అసాధ్యం. ఇంట్లో ఉండే డస్ట్ మైట్స్ వల్ల అలెర్జీలు వస్తుంటే తేమ తక్కువ ఉండేలా చూసుకోవడంతోపాటు వారానికోసారి బెడ్ షీట్స్, పిల్లో కవర్స్, బ్లాంకెట్లను వేడినీటితో వాష్ చేయాలి. ఇంట్లో పెంపుడు జంతువుల కారణంగా అలెర్జీలు వస్తుంటే వాటిని ఇంట్లో లేకుండా చూసుకోవాలి. అలాగే, ఇంట్లో పీల్చే వాయువును స్వచ్ఛంగా మార్చేందుకు ఎయిర్ ప్యూరిఫయర్లు మార్కెట్లో ఉన్నాయి.

## ఎడిటోరియల్

# దౌత్యబృందాల్లో రాజకీయం!

పహల్గాం ఘటన అనంతరం పాకిస్తాన్ భరతం పట్టేందుకు, సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న ఆ దేశం వైఖరిని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టేందుకు భారత్ వ్యూహాత్మకంగా ముందుకు కదులుతోంది. సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం, పాక్‌తో వాణిజ్య, వ్యాపార ఒప్పందాలను తెగతెంపులు చేసుకోవడం, దేశంలో తిష్ఠవేసిన పాకిస్తానీయులను వెనక్కి పంపించడం వంటి చర్యలు చేపడుతూనే దాయాది దేశంలోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసింది. ఒకవిధంగా పాకిస్తాన్‌ను అష్టదిగ్బంధం చేసేందుకు పావులు కదుపుతోంది. విదేశాలకు ప్రతినిధి (%Xఅంఋఖుఇఅజూశ్రీశీఘ్%) బృందాలను పంపించాలని నిర్ణయించడం అందులో భాగమే. వివిధ దేశాలలో ప్రభుత్వాధినేతలను కలసి, ఆపరేషన్ సిందూర్ గురించి వివరించడంతోపాటు ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాక్ నిర్వాకాన్ని వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది.సుమారు ఎనిమిదిమంది చొప్పున సభ్యులుగల ఈ బృందాలు ఆయా దేశాల రాజధానులకు వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధమైంది. ఒక విధంగా ఉగ్రవాదంపై అలుపెరగని పోరాటం చేస్తున్న భారత్‌కు అంతర్జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టడంతోపాటు పాక్‌ని ఏకాకిని చేయడం ఈ వ్యూహంలో భాగం. అయితే, అఖిలపక్ష ప్రతినిధి బృందాల రూపకల్పన వివాదాస్పదం కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రతినిధి బృందాలలో ఒక దానికి తమ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌ను ఎంపిక చేయడం కాంగ్రెస్‌కు కంటగింపుగా మారింది. వాస్తవానికి విదేశాలకు పంపే ప్రతినిధి బృందాలకోసం పార్టీ నేతల పేర్లు ఇవ్వాలన్న కేంద్రం కోరికపై కాంగ్రెస్ ఎంపిక చేసిన నలుగురిలో శశిథరూర్ పేరు లేదు. ఆనంద్ శర్మ, గౌరవ్ గొగోయ్, సయ్యద్ నసీర్ హుసేన్, అమరీందర్ రజా పేర్లను కాంగ్రెస్ ఇవ్వగా, ఆనంద్ శర్మ ఒక్కరినే పరిగణనలోకి తీసుకున్న కేంద్రం, మిగిలిన ముగ్గురినీ తన ఇచ్ఛమేరకే ఎంపిక చేసింది.దీనినిబట్టి కేంద్రం ముందుగానే పేర్లను నిర్ణయించుకుని, కంటితుడుపుగా తమను పేర్లు అడిగినట్లు స్పష్టమవుతోందన్న కాంగ్రెస్ విమర్శలో హేతుబద్ధత లేకపోలేదు. అదే సమయంలో ఉత్తమ పార్లమెంటేరియన్ గా, చక్కటి వాగ్ధాటి కలిగిన నేతగా, అంతర్జాతీయ వేదికలపై భారత్ తరఫున తడుముకోకుండా మాట్లాడే తిరుగులేని వక్తగా పేరొందిన శశిథరూర్ పేరును కాంగ్రెస్ ఎందుకు ప్రతిపాదించలేదు? దీనికి కారణాలు లేకపోలేదు. గత కొంతకాలంగా శశిథరూర్ కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉంటూ, బిజెపికి దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. మోడీ సమర్థుడైన నేత అని, ఆయన నాయకత్వం దేశానికి అవసరమని శశిథరూర్ చేసిన వ్యాఖ్యలు సహజంగానే కాంగ్రెస్‌కు ఆగ్రహం తెప్పించాయి. దానికితోడు ఇటీవల తిరువనంతపురంలో జరిగిన విజింజం ఓడరేవు ప్రారంభోత్సవకార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఒకే వేదికపై తాను, శశిథరూర్ పాల్గొనడాన్ని చూసిన కొందరు కాంగ్రెస్ నేతలకు ఇక నిద్రపట్టదంటూ చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోశాయి. ఈ వివాదాలు ఎలా ఉన్నా, అంతర్జాతీయ స్థాయిలో భారత్ వైఖరిని విప్పిచెప్పేందుకు వెళ్లే ప్రతినిధి బృందాలకు దీటైన నేతలను పంపించడం ఆయా పార్టీల బాధ్యత. వాస్తవానికి కాంగ్రెస్ ప్రతిపాదించిన నేతలందరూ సమర్థులే అయినా, వారందరూ సీనియర్ రాజకీయ నేత, రచయిత, మాజీ దౌత్యవేత్త అయిన శశిథరూర్ తరువాతేనని చెప్పవచ్చు. ఆయన ప్రస్తుతం విదేశీ వ్యవహారాల కమిటీకి చైర్మన్ గానూ వ్యవహరిస్తున్నారు. గతంలో ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ పదవికి పోటీ పడ్డారనే సంగతి విస్మరించకూడదు. బిజెపి శశిథరూర్‌ను ఎంపిక చేయడం ద్వారా స్వామికార్యంతోపాటు స్వకార్యాన్ని కూడా నెరవేర్చుకోగా, కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడిన ఎలుక చందంగా మారింది.శశిథరూర్ లాంటి ప్రతిభావంతుడిని ఎంపిక చేయకపోవడానికి సరైన కారణాలు చెప్పలేని స్థితిలో ఆ పార్టీ కేంద్రం వైఖరిని తూలనాడటమే పనిగా పెట్టుకుంది. అదే సమయంలో కాంగ్రెస్‌లో ఉండటం వేరు, కాంగ్రెస్‌తో ఉండటం వేరు అంటూ శశిథరూర్‌ను ఉద్దేశించి పార్టీ వ్యాఖ్యలు వాస్తవంగా తోస్తాయి. శశిథరూర్ కాంగ్రెస్‌లో ఉంటూ ఎన్నో పదవులు పొందారు. ఇప్పటికీ పార్టీలో ఆయన కీలకమైన అగ్రనేతల్లో ఒకరిగా కొనసాగుతున్నారు. అలాంటి వ్యక్తి పార్టీ మారాలని అనుకుంటే, ముసుగులో గుద్దులాటలు దేనికి? హుందాగా తన పదవికి రాజీనామా చేసి, కమలనాథుల పంచన చేరితే కాదనేవారెవరు? దేశప్రతిష్ఠను ఇనుమడింపజేసేందుకు ఉద్దేశించిన అఖిలపక్ష బృందాల ఎంపిక విషయంలో రాజకీయ విభేదాలు, స్వార్థ ప్రయోజనాలు తెరపైకి రావడం గర్హనీయం.

# ఇకనైనా మేల్కోనాలి



హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది పసిపిల్లలతో సహా పదిహేడు మంది ప్రాణాలు అందులో కాలి బూడిదయ్యాయి. ఈ వార్త వినగానే మన గుండె ఎంత బరువెక్కిందో కదా? దేశంలో వేగంగా పెరుగుతున్న నగరాలు ఇలాంటి విపత్తులకు ఎందుకు నిలయంగా మారుతున్నాయి అనేది మనం తప్పకుండా ఆలోచించాల్సిన విషయం. ఇవి కేవలం అనుకోకుండా జరిగే ప్రమాదాలు అనుకుంటే పొరపాటే. తరచుగా ఇవి మన నియంత్రణలో, వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగానే జరుగుతాయి. వీటి వెనుక చాలా కారణాలున్నాయి.

భవన నిర్మాణ నిబంధనలు సరిగా పాటించకపోవడం, మౌలిక సదుపాయాల కొరత, అజాగ్రత్త, బాధ్యతారాహిత్యం ఇవన్నీ కలిసి ఒక విషాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఇలాంటి విపత్తులనుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు కాలిపోతున్నాయో లోతుగా అర్థం చేసుకోవాలి.

మనం భవనాలను ఎలా కడుతున్నామో, ఎలా వాటిని పర్యవేక్షిస్తున్నామో, వాటిలో ఎలా నివసిస్తున్నామో అనే దానిపై సమూల మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మంటలు అంటుకోవడానికి కారణాలు చూస్తే సాధారణంగా మనకు ముందుగా వినిపించేవి ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్‌లు.పాతబడిపోయిన వైరింగ్, సరిగా నిర్వహించని విద్యుత్ వ్యవస్థలు, అవసరానికిమించి భారం మోస్తున్న సర్క్యూట్లు, నాణ్యతలేని వైర్లు, శిక్షణలేని వ్యక్తులు చేసే మరమ్మతులు. ఇవన్నీ షార్ట్ సర్క్యూట్లకు దారితీస్తాయి. మనం ఉండే ఇంట్లో పనిచేసే చోట ఎలక్ట్రికల్ వైరింగ్ ఎలా ఉంది?ఎప్పుడైనా తనిఖీ చేయించామా? ఈ చిన్న విషయాలే పెద్ద ప్రమాదాలకు కారణమవుతాయి. అలాగే వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, పాడైపోయిన రెగ్యులేటర్లు లేదా గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే వస్తువులను -పెయింట్స్, ప్లాస్టిక్, రసాయనాలు వంటివి %-% జాగ్రత్త లేకుండా ఇంట్లోనో, దుకాణాల్లోనో నిల్వచేయడం చాలా ప్రమాదం. వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సిగరెట్లు తాగేటప్పుడు నిర్లక్ష్యంగా ఉండటం వంటి చిన్నచిన్న పొరపాట్లు కూడా క్షణాల్లో పెద్ద మంటలకు కారణమవుతాయి.మన నగరాలు చాలా వేగంగా పెరుగుతున్నాయి. కానీ ఆ పెరుగుదల ప్రణాళికాబద్ధంగా లేదు.

దీనివల్ల జనసాంద్రత విపరీతంగా పెరిగిన్నది. కింది అంతస్తులో దుకాణాలు, పైన నివాసాలు ఉండే భవనాలు మనం చూస్తేనే ఉన్నాం. వీటిలో ఒకదానికొకటి అంటుకునే అవకాశం ఎక్కువ. ముఖ్యంగా పాత నగరాలలోని ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలు, అగ్నిమాపక వాహనాలు వెళ్లడానికి, రెస్క్యూ సిబ్బంది పనిచేయడానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తాయి. అక్రమ నిర్మాణాల సంగతి చెప్పనక్కర్లేదు. అవి అత్యవసర మార్గాలను మూసివేస్తాయి. భవనాలను మరింత ప్రమాదకరంగా మారుస్తాయి. సరైన నిష్క్రమణ మార్గాలు లేకపోవడం వల్ల మంటలు చెలరేగినప్పుడు బయటపడటం కష్టమవుతుంది. మనకు అగ్ని భద్రతా నియమాలు లేవా? అంటే ఉన్నాయి. నేషనల్ బిల్డింగ్ కోడ్ వంటివి, రాష్ట్రాల అగ్నిమాపక చట్టాలు భవనాలను ఎలా కట్టాలో, ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోవాలో చెబుతాయి.కానీ వీటి అమలులో తీవ్రమైన లోపాలున్నాయి అనేది ఒప్పుకోవాల్సిన నిజం. తనిఖీలు చేసే అధికారులు సరిపోవడం లేదు. వారికి అవసరమైన ఆధునిక పరికరాలు లేవు. అనుమతులు, తనిఖీల ప్రక్రియ చాలా జాప్యంతో కూడుకున్నది లేదా అవినీతికి తావు ఇస్తుంది. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. జరిమానాలు అంత ఎక్కువగా ఉండవు, కేసులు నెమ్మదిగా నడుస్తాయి. తప్పనిసరిగా ఉండాల్సిన ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు లేకుండానే అనేక భవనాలు పనిచేస్తున్నాయి. భవనాలను కట్టే కొందరు వ్యక్తులు ఖర్చు తగ్గించుకోవడానికి నిబంధనలను పాటించరు. భద్రత కంటే డబ్బుకే ప్రాధాన్యత ఇస్తారు. ఇంకా చెప్పాలంటే భద్రత పట్ల నిర్లక్ష్యం అనేది ఒక సంస్కృతిగా మారిపోయింది. భవనాలలోనివసించే వారికి, పనిచేసే వారికి అగ్నిప్రమాదం వస్తే ఏం చేయాలో, అత్యవసర మార్గాలు ఎక్కడ ఉన్నాయో తెలియదు. అగ్నిప్రమాద పరికరాలు ఉన్నా ఎలా వాడాలో తెలీదు. రెగ్యులర్ ఫైర్ డ్రిల్స్ ప్రైవేట్ భవనాలలో చాలా అరుదు. ప్రభుత్వాలు, అధికారులు, భవనాల యజమానులు, అందులో నివసించే ప్రజలు అందరూ తమ బాధ్యతను నిర్వర్తించాలి. ముందుగా చట్టాలను కఠినంగా అమలు చేయాలి. కేవలం చట్టాలు ఉండటం కాదు, వాటిని అమలు చేసే యంత్రాంగం బలంగా ఉండాలి. అగ్నిమాపక విభాగాన్ని బలోపేతం చేయాలి. ఆధునిక పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది, కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇరుకైన ప్రదేశాలకు వెళ్లగలిగే చిన్న ఫైర్ టెండర్లు వంటివి వారికి అందించాలి.యజమానులు, నిర్వాహకులు తమ భవనాలలో అగ్ని భద్రతా ప్రమాణాలను పాటించే బాధ్యతను తీసుకోవాలి. విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, నిర్వహణ చేయించాలి. అగ్ని ప్రమాదం వస్తే ఎలా వ్యవహరించాలో అక్కడ నివసించే వారికి, పనిచేసే వారికి శిక్షణ ఇవ్వాలి. భద్రతా లోపాలు కనిపిస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలి. అభివృద్ధి చెందుతున్నామని సంతోషిస్తున్నాం కానీ, భద్రత పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఇలాంటి ప్రాణ నష్టం జరుగుతుంది. అగ్ని భద్రత అనేది ఎవరో ఒకరి బాధ్యత కాదు, మనందరి బాధ్యత. అవగాహన ఉంది, నియమాలు ఉన్నాయి, కానీ అమలు చేయడంలోనే సమస్య ఉంది. బాధ్యత తీసుకోవాలి, కలిసి పనిచేయాలి. అప్పుడే ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఆపగలం. మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూడాల్సిన అవసరం లేదు. ఇప్పుడు మనం మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైంది.

# హిమంత పాలనలో నేరాల చిక్కుముడి

అసోంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలో ప్రభుత్వం నేరాల రేటును తగ్గించడంలో గణనీయమైన పురోగతి సాధించిందని తరచు చెబుతూనే ఉంది. ఇందుకు బలమైన పోలీసింగ్ చర్యలను ఉటంకిస్తోంది. అయితే, ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లో పహల్గాంలో టెర్రరిస్ట్ దాడి వంటి సంఘటనల తర్వాత అసమ్మతి వ్యక్తం చేసిన వారి అరెస్టులతోపాటు, శాంతిని గొప్పగా ప్రదర్శించడానికి కొద్దిగా మాత్రమే కేసుల నమోదును రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోందని ఆరోపణలు వచ్చాయి. అందువల్ల స్పష్టమైన చిత్రం తెలియాలంటే, అసోం లో నేరాల ధోరణులు, ప్రభుత్వ విధానాలు, దాని చర్యల సామాజిక చిక్కులను విమర్శనాత్మకంగా పరిశీలించాలి. అందుకు అందుబాటులో ఉన్న డేటా, నివేదికలే వాడుకోవాలి. అసోంలో నేరాల రేటు తగ్గుదల గురించి ముఖ్యమంత్రి బిశ్వ శర్మ పదేపదే హైలైట్ చేశారు. ఆయన ప్రకటన ప్రకారం లక్ష జనాభాకు నేరాల రేటు 2020లో 349 ఉండగా, 2024లో 139కి తగ్గింది. అంటే 60% తగ్గిందన్నమాట.మొత్తం నమోదైన క్రిమినల్ కేసులు 2020లో 1,21,609 ఉంటే, 2024లో 50,215 కి తగ్గాయని అదేకాలంలో చార్జిషీట్ రేటు 44.8% నుంచి 66.7 శాతానికి, నేరారోపణ రేటు 5.5% నుంచి 25 శాతానికి పెరిగిందని తెలుస్తోంది. మహిళలపై నేరాలు బాగా తగ్గాయి. 2020లో 26,352 కేసులు ఉండగా, 2024లో 5,555కి తగ్గాయి. బాల్యవివాహాలను కఠినంగా అరికట్టారు. కేసుల నమోదు 2020లో 138 నుంచి 2023 లో 5,498కి పెరిగాయి. అదనంగా అసోం పోలీసులు 2020 నుంచి రూ. 2,885 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. 2024లోనే 3,323 మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసులు నమోదు చేశారు. అయితే ఈ గణాంకాలపై వివాదాలు లేకపోలేదు. నమోదైన కేసుల సంఖ్య తగ్గుదల, వాస్తవంగా జరిగిన నేరాల కంటే తక్కువగా ఈ నివేదికలు ఉన్నాయని విమర్శకులు వాదిస్తున్నారు.నేరాల సంఖ్యలను తగ్గించి, కేసుల నమోదునూ పరిమితం చేయాలని పోలీసు స్టేషన్లకు ముందే సూచించారనే ఆరోపణలున్నాయి. ఇది సెలెక్టివ్ పోలీసింగ్‌పై వ్యక్తమవుతున్న ఆందోళనలకు అద్దంపడుతోంది. ఉదాహరణకు 2024 నివేదిక ప్రకారం శర్మ పదవీకాలంలో మొదటి 15 నెలల్లో 171 కేసులు నమోదయ్యాయి. ఫలితంగా 56 మంది మరణించారు. 139 మంది గాయపడ్డారు. అయితే చట్టవిరుద్ధమైన చర్యలు, నేరాల నివేదికలపై వాటి ప్రభావం గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రశాంత భూషణ్ వంటి న్యాయవాదులు నకిలీ ఎన్‌కౌంటర్‌లు అని విమర్శించిన ఈ ఎన్‌కౌంటర్లు, దొంగతనం, గృహహింస లేదా దోపిడీ వంటి రోజువారీ నేరాల దర్యాప్తును తప్పుదోవపట్టిస్తున్నాయి. ఈ ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు పరిశీలన, అసోంలో చట్టం అమలులో పారదర్శికతను, జవాబుదారీతనంతో తలెత్తే సమస్యలను నొక్కి చెబుతోంది. అంతే కాకుండా, మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని ప్రభుత్వం ప్రకటిస్తుండగా, 2025 మొదటి రెండు నెలల్లో అసోంలో 121 అత్యాచార కేసులు నమోదయ్యాయి.2024లో 1,019 కేసులు, 2023లో 989 కేసులు, 2022 లో 1,113 కేసులు నమోదయ్యాయి. ఈ సంఖ్యలు 2021, 2020లో వరుసగా 1,733, 1657 కేసుల కంటే తక్కువగా ఉన్నప్పటికీ, మహిళలపై నేరాలు నిరంతర సవాలుగా కొనసాగుతున్నాయని సూచిస్తున్నాయి. బాల్యవివాహాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం ప్రశంసనీయమే. అయినా, ముఖ్యమైన సమస్యలను మరుగున పడేటట్లు చేస్తోంది. ఉదాహరణకు అసోంలో సంభవించిన వరదలలో 2024లో 113 మంది చనిపోగా, 3.3 మిలియన్ల మందిని ప్రభావితం చేసింది. విస్తృత ప్రజాభద్రతా చర్యల అవసరాన్ని హైలైట్ చేస్తోంది. పోలీసులు కేవలం రాజకీయ భద్రతలకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు కన్పిస్తోంది. ఈ వక్రీకరణ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ప్రజల భద్రత కన్నా విమర్శకుల నోరు మూయించడంపైనే పోలీసులు ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారని అనిపిస్తోంది. పహల్గాం ఊచకోత, సామాజిక సమీకరణలు జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న టెర్రరిస్టుల దాడి, 26 మంది పౌరులు, ముఖ్యంగా హిందూ పర్యాటకుల హత్య అసోం లో తీవ్రప్రభావాన్ని చూపింది.లష్కరే తోయిబా అనుబంధ సంస్థగా అనుమానిస్తున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్) దుండగులు జరిపిన దాడి దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రగిల్చింది. భద్రతా చర్యల సమీక్షను తీవ్రతరం చేసింది. అసోంలో ప్రభుత్వం తన సంతాపాన్ని వ్యక్తం చేయడమే కాక, బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించింది. అయితే, ఈ దాడికి సంబంధించి జాతీయ వ్యతిరేక ప్రకటనలు, పాక్ అనుకూల ప్రకటనలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు వివాదాస్పదంగా మారాయి. ఏప్రిల్ 28వ తేదీలోగానే పాక్‌ను సమర్థించిన లేదా ప్రభుత్వ భద్రతా చర్యలను విమర్శించినందుకు అసోం పోలీసులు ఎఐయుడిఎఫ్ ఎంఎల్ఎ అమీనుల్ ఇస్లాం సహా 27 మందిని అరెస్ట్ చేశారు. పహల్గాం, 2019 పుల్వామా దాడులు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలు అని ఆరోపించినందుకు ఇస్లాంపై దేశద్రోహం కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ధధీచి డింపుల్ వంటి వ్యక్తులను అదుపులోకి తీసుకోవడమే కాక, పలువురిని అరెస్ట్ చేశారు.ముఖ్యమంత్రి శర్మ ఈ అరెస్టులను సమర్థించుకుంటూ, అసోం సర్కార్ పాక్‌కు మద్దతు ఇవ్వడాన్ని సహించబోదని, నేరాలకు అలవాటుపడిన వారిపై జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఎ)ను ప్రయోగిస్తుందని స్పష్టంగా ప్రకటించారు. ప్రభుత్వం ఈ అరెస్టులను, అసమ్మతివాదులను అణచి వేసేందుకు, ముఖ్యంగా ముస్లింలను టార్గెట్ చేసుకుని సామాజిక విభజనను పెంచుతోందని, దీని ద్వారా సామాజిక అంతరాలను మరింత పెంచుతోందని సోషల్ మీడియాలో విమర్శకులు ఆరోపించారు. సిఎం శర్మ చర్యలు దుర్మార్గపు ఇస్లామోఫోబియాను ప్రతిబింబిస్తున్నాయని, 58 అరెస్టులు యుద్ధ వ్యతిరేక వ్యాఖ్యలు, ప్రభుత్వ విమర్శలకు సంబంధించినవని ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కలపై స్వతంత్ర ధ్రువీకరణలు లేకపోయినా అతిని హైలైట్ చేస్తోంది. ఇక్కడ భిన్నాభిప్రాయాలను జాతివ్యతిరేకత ముద్రవేస్తున్నారు. విమర్శకులను దేశద్రోహులుగా చిత్రీకరించే శర్మ వాక్చాతుర్యం మెజారిటీ భావాలను ప్రోత్సహించవచ్చు. సుప్రీం కోర్టు దేశద్రోహం ఆరోపణలకు సంబంధించి నిర్దుష్టమైన పరిమితులు పేర్కొంది. హింసను ప్రేరేపించినట్లు ఉంటేనే దేశద్రోహంగా భావించాలని పేర్కొంది. -నీ, పోలీసులు ఈ అంశంతో సంబంధం లేని కేసులలో అభియోగాలు నమోదు చేస్తూనే ఉన్నారు. పహల్గాం దుర్ఘటన తర్వాత 2025లో జరిగిన అరెస్టులు యుద్ధ వ్యతిరేక లేదా శాంతి కోరుకునే వాదనతో కూడిన వ్యాఖ్యలతో సహా అన్నీ దేశ వ్యతిరేక కార్యకలాపాలుగానే పరిగణించడాన్ని సూచిస్తున్నాయి. ఇది భావప్రకటనా స్వేచ్ఛపై అంతర్జాతీయ ప్రమాణాలను ఉల్లంఘించడమే. అసోంలోని విభిన్న వర్గాలను ఏకంచేయాలనే శర్మ వాదన, ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి లక్ష్యాలకు విరుద్ధంగా ఉంది. స్వేచ్ఛ, వాక్ స్వాతంత్రం భావనలపై అణచివేత, నేరాలను తగ్గించి చూపే నివేదికలు, ప్రజాస్వామ్య సూత్రాలను దెబ్బతీసి, 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రం లో అశాంతిని రేకెత్తించే ప్రమాదం ఉంది. అసోం ఎంతో శాంతియుతంగా ఉందని చిత్రీకరించేందుకు, కొన్ని కేసులను నమోదు చేయవద్దని ఆదేశాలు వచ్చాయనే ఆరోపణ ఆందోళన కలిగిస్తోంది.

అందిన డేటా ఈ అంశాన్ని నిర్ధారించకపోయినా, నమోదైన కేసులు మాత్రం బాగా తగ్గాయి. 2020లో 1,21,609 కేసులు నమోదైతే, 2024లో 50,215 కేసులో నమోదు కావడం నిజంగా కేసులు తగ్గాయా లేక కొన్ని కేసులనే నమోదు చేస్తున్నారనే వాదనను ప్రతిబింబిస్తున్నదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2022 ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం అసోంలో నేరాల రేటు పెరగడానికి కారణం ముఖ్యంగా మహిళలపై నేరాల సంఖ్య పెరగడం. గతంలో డేటా వాస్తవ నేరాల స్థాయిని సూచిస్తోంది. అకస్మాత్‌గా నేరాల తగ్గుదల ఫిర్యాదులను బాగా వడపోస్తున్నారని సూచిస్తోంది. ముఖ్యంగా చిన్న నేరాలను నమోదు చేసి ఉండకపోవచ్చు. ఇదే నిజమైతే పోలీసులు, ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం దెబ్బతింటుంది.బాధితులు నేరాలపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనుకంజ వేయవచ్చు. ఎందుకంటే వారి కేసులను నమోదు చేయకపోవచ్చు. ఫలితంగా రిపోర్ట్ కాని నేరాల సంఖ్యపెరిగి అడ్డూఆపూ లేని నేరాలకు దారితీయవచ్చు.అసోం సిఎం శర్మ పాలనలో నేరాల తగ్గింపు వ్యూహానికి మూలస్తంభం బలమైన, రాజీలేని పోలీసింగ్ అని స్పష్టమైంది. ఇందులో అక్రమరవాణాదారుల నుంచి స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విధ్వంసం వంటి కార్యక్రమాలు హైలైట్. 2021లో మాదకద్రవ్యాలపై బుల్డోజర్ నడపడం వంటి కార్యక్రమాలలో సిఎం వ్యక్తిగతంగా పాల్గొన్నారు. తరచు నిర్దిష్ట వర్గాలకు చెందిన నేరస్థులను లక్ష్యంగా చేసుకుంటూ పోలీసులు సాగించిన ఎన్‌కౌంటర్ల సరళి మానవ హక్కులకు పాల్పడ్డారనే విమర్శలకు తావు ఇచ్చింది. 2021లో జాతీయ మానవహక్కుల కమిషన్‌కు వచ్చిన ఫిర్యాదులో అసోం పోలీసులు నకిలీ ఎన్‌కౌంటర్లు చేశారని, నిర్బంధించిన వారిని అనుమానాస్పద పరిస్థితుల్లో కాల్చి చంపారనే ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వం దూకుడు వైఖరి కొన్ని నేరాల సంఖ్య తగ్గించడంలో ప్రభావం చూపినా, ప్రజల్లో అనమ్మకాన్ని పెంచవచ్చు.సమాజాలనూ దూరం చేయవచ్చు. పహల్గాం దాడి తర్వాత జరిగిన అరెస్టులు, ముఖ్యంగా ముస్లింలు, ప్రతిపక్ష నాయకుల అరెస్టులు, రాజకీయ దురుద్దేశంతో చేసినవేననే విమర్శలు వచ్చాయి. ప్రభుత్వం భద్రతా వైఫల్యాలను సరిదిద్ది, సమస్యలను పరిష్కరించకుండా విమర్శకుల నోరునొక్కడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ ధోరణి మతపరమైన ఉద్రిక్తతలను పెంచే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వివిధ జాతులు, మత వైవిధ్యపరమైన చరిత్రగల రాష్ట్రంలో పహల్గాం ఊచకోతకు ప్రతిస్పందనగా జాతీయ భద్రతపట్ల ప్రభుత్వం నిబద్ధతను ప్రతిబింబిస్తున్నది. అయితే కొన్ని వర్గాలను టార్గెట్ చేయడం, సామాజిక అంతరాలను మరింత పెంచుతుంది

# ఢిల్లీని ముంచిన సూర్య, శాంట్నర్.. ప్లే ఆఫ్స్‌లో ముంబై..










ఢిల్లీని ముంచిన సూర్య, శాంట్నర్.. ప్లే ఆఫ్స్‌లో ముంబై.: ఐదు సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లింది. వాంఖడే స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్(%ణవశ్రీష్ట్రఱ ఝుజూఙ్ఖుశ్రీం%)ను చిత్తు చేసి చివరి బెర్తును కైవసం చేసుకుంది.

%ఖూా% 2025 : ఐదు సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ (%వీబఎఝఱ ×అఀఖుఅం%) ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లింది. వాంఖడే స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్(%ణవశ్రీష్ట్రఱ ఝుజూఙ్ఖుశ్రీం%)ను చిత్తు చేసి చివరి బెర్తును కైవసం చేసుకుంది. మొదట సూర్యకుమార్ యాదవ్(73 నాటౌట్) మెరుపు అర్ధశతకంతో భారీ స్కోర్ చేసిన ముంబై.. ఆ తర్వాత ప్రత్యర్థిని వణికించింది. పేసర్లు టాపార్డర్‌ను కూల్చగా.. స్పిన్నర్ మిచెల్ శాంట్నర్(3-11) సంచలన స్పెల్‌తో ఢిల్లీ మిడిలార్డర్ పని పట్టాడు. ముస్తాఫిజుర్‌ను బుమ్రా(3-12) బౌల్డ్ చేయడంతో 59 పరుగుల తేడాతో ముంబై జయకేతనం ఎగురవేసింది. దాంతో. నాకౌట్ పోరుకు దూసుకెళ్లాలనుకున్న ఢిల్లీ ఆశలు ఆవిరయ్యాయి. %వాంఖడేలో ముంబై ఇండియిన్స్ విజయగర్జనతో ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టింది. వరుసగా రెండు ఓటములు.. ఆపై కోల్‌కతాపై విజయం.. అనంతరం ఆర్సీబీ చేతిలో ఓటమి.. ఆనక వరుసగా ఆరేసి విక్టరీలతో ప్లే ఆఫ్స్ బరిలో నిలిచిన ముంబై.. బుధవారం ఢిల్లీ క్యాపిటల్స్‌ను నాకౌట్ చేసింది.

**%విప్రజ్, రజ్వీ పోరాడినా..**

ముంబై నిర్దేశించిన 181 పరుగుల ఛేదనలో ఢిల్లీ ఆదిలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ ఫాఫ్ డూప్లెసిస్(6)ను చాహర్ ఔట్ చేసి తొలి బ్రేకిచ్చాడు. రెండు ఫోర్లు బాదిన ఓపెనర్ కేఎల్ రాహుల్(11)ను బౌల్ట్ వెనక్కి పంపాడు. ఆ కాసేపటికే యువకెరటం అభిషేక్ పొరెల్(6)ను రికెల్టన్ స్టంపౌట్ చేసి ఢిల్లీని పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు. 27 పరుగులకే మూడు కీలక వికట్లు పడిన ఢిల్లీని విప్రజ్ నిగమ్(20 నాటౌట్), సమీర్ రిజ్వీ (39)లు ఆదుకునే ప్రయత్నం చేశారు. జాక్స్ ఓవర్లో వరుసగా 6, 6, ఫోర్ బాదిన అతడు.. రిజ్వీతో కలిసి కీలక భాగస్వామ్యం నిర్మించాడు. దాంతో, 6 ఓవర్లకు ఆ జట్టు 3 వికెట్ల నష్టానికి 49 పరుగులు చేసింది. స్ట్రాటజిక్ బ్రేక్ తర్వాత బంతి అందుకున్న శాంట్నర్.. రిటర్న్ క్యాచ్‌తో విప్రజ్‌ను ఔట్ చేసి ఢిల్లీ కష్టాలను మరింత పెంచాడు.

కాసేపటికే బుమ్రా బౌలింగ్‌లో స్టబ్స్ ఎల్బీగా వెనుదిరిగాడు. అంతే.. ఢిల్లీ ఓటమి అంచున నిలిచింది. కానీ, అశుతోష్ శర్మ(18) రాకతో స్కోర్ బోర్డు పరుగందుకుంది. కరణ్ శర్మ వేసిన 11వ ఓవర్లో అశుతోష్ 4, 6 కొట్టగా.. రిజ్వీ 4 బాదాడు. ఆ తర్వాత బౌల్ట్ ఓవర్లో రిజ్వీ బౌండరీతో ఢిల్లీ స్కోర్ 100కి చేరింది. 38 రన్స్ జోడించి ఆశలు రేపిన ఈ జోడీని.. అయితే.. రిజ్వీని బౌల్డ్ చేసిన శాంట్నర్ ముంబైని విజయానికి చేరువ చేశాడు. అదే ఓవర్లో అశుతోష్ సైతం స్టంపౌట్‌గా వెనుదిరగగా.. ఢిల్లీ ఓటమి ఖాయమైంది. మధ్వల్ తివారీ(3)ని బుమ్రా బౌల్డ్ చేయగా.. కుల్దీప్ యాదవ్(7)ను కరన్ పెవిలియన్ పంపాడు. ముస్తాఫిజుర్‌ను బౌల్డ్ చేసిన బుమ్రా ముంబైకి 59 పరుగుల విజయాన్ని అందించాడు.

**సూర్య విధ్వంసం..**

ప్లే ఆఫ్స్ బెర్తును నిర్ణయించే కీలక పోరులో ముంబై ఇండియన్స్ హిట్టర్ సూర్యకుమార్ యాదవ్(73 నాటౌట్) సునామీలా విరుచుకుపడ్డాడు. వాంఖడే మైదానాన్ని బౌండరీలతో హోరెత్తించాడు. ఓపెనర్లు రోహిత్ శర్మ(5), రియాన్ రికెల్టన్ (25) విఫలమైనా.. తిలక్ వర్మ(27)తో కలిసి జట్టును ఆదుకున్నాడు. అర్ధ శతకంతో మెరిసిన ఈ హిట్టర్.. ఢిల్లీ బౌలర్ల లయను దెబ్బతీస్తూ ఫోర్లు, సిక్సర్లతో అలరించాడు.

%డెత్ ఓవర్లలో తనమార్క్ విధ్వసంక ఆటతో.. జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు సూర్య. కుర్రాడు నమన్ ధిర్(24 నాటౌట్) ముకేశ్ వేసిన 19వ ఓవర్లో 27 రన్స్ రాబట్టి స్కోర్ 150 దాటించాడు. ఇక చమీర బౌలింగ్‌లో సూర్య రెండు ఫోర్లు, సిక్సర్ బాదగా ముంబై 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది



# ఆ ఐదుగురు సౌత్‌లో మొదలై అగ్రతారలయ్యారు



కొత్త వారికి బాలీవుడ్‌లోకి అడుగుపెట్టడం కచ్చితంగా కష్టమే. సూపర్ స్టార్ సరసన నటించిన ప్రతి ఒక్క నటీమణి విజయవంతంగా వెండితెరపై వెలిగిపోలేరు. కొందరు హీరోయిన్లు దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో తమ మొదటి అడుగు వేయడం ద్వారా బాలీవుడ్‌లో విజయాల మెట్లు ఎక్కుతున్నారు. పలువురు నాయికలు ఎలాంటి సపోర్టు లేకుండానే బాలీవుడ్‌లో పెద్ద ఎత్తున దూసుకుపోయారు. సౌత్ ఇండియన్ సినిమాల ద్వారా హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టడం అనేది విజయానికి ఒక ఫార్ములా. సౌతిండస్ట్రీలో కెరీర్ ప్రారంభించి బాలీవుడ్ లో అగ్ర పథానికి ఎదిగిన ఐదుగురు బాలీవుడ్ హీరోయన్ల గురించి ఈ స్టోరి... వీడియో: బర్త్ డే పార్టీలో మలైకా భగభగలు హేమ మాలిని హిందీ చిత్ర పరిశ్రమలో స్వర్ణయుగాన్ని శాసించిన బాలీవుడ్ నటి హేమమాలిని సౌత్ ఇండియన్ సినిమాల్లో తన కెరీర్‌ను ప్రారంభించింది. డ్రీమ్ గర్ల్ గా ఆమె పాపులరయ్యారు. హేమ మాలిని తమిళ చిత్రం ఇదు సత్యంతో తన నటనా జీవితాన్ని ప్రారంభించింది. ఆ తర్వాతసప్నో కా సౌదాగర్‌తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత షోలే -బాగ్‌బాన్ -నసీబ్ వంటి బంపర్ హిట్ చిత్రాల్లో నటించారు. హేమ మాలిని రాజకీయ రంగంలోను రాణించారు. ఉస్తాద్ భగత్ సింగ్.. అంచనాలకు మించి..! ప్రియాంక చోప్రా బాలీవుడ్ టు హాలీవుడ్ తన కీర్తిని విస్తరించిన ప్రియాంక చోప్రా తొలిగా ఓ సౌత్ సినిమాలోనే నటించారు. తమిజాన్ అనే తమిళ చలనచిత్రంతో తెరంగేట్రం చేసింది. బాజీరావ్ మస్తానీ-బర్ఫీ-మేరీ కోమ్- ఫ్యాషన్ సహా ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించింది. ఐశ్వర్యరాయ్ బచ్చన్ బాలీవుడ్‌లోని అగ్ర కథానాయికల్లో ఒకరైన ఐశ్వర్య రాయ్ బచ్చన్ 1994లో మిస్ వరల్డ్‌గా కిరీటం పొందిన తర్వాత సినీఆరంగేట్రం చేసారు. 1997లో తమిళ చిత్రం ఇరువర్‌తో తన నటనా జీవితాన్ని ప్రారంభించి పలు విజయవంతమైన చిత్రాల్లో నటించారు. తాళ్- దేవదాస్ -ధూమ్ 2-రావణ్ -జోధా అక్బర్ వంటి హిట్ చిత్రాలలో నటించింది. బాలీవుడ్ ని అగ్ర హీరోయిన్ గా ఏలారు. భగవంత్ కేసరి సీక్వెల్.. అనిల్ రావిపూడి ఏం అన్నాడంటే? దీపికా పదుకొనే దీపికా పదుకొణె %ఓం శాంతి ఓం%లో శాంతిప్రియగా నటించడానికి ముందే కన్నడ సినిమా ఐశ్వర్యలో ఉపేంద్ర సరసన నటించారు. ఆ తర్వాతే షారూఖ్ ఖాన్ సరసన దీపిక బాలీవుడ్‌లో ఘనమైన అరంగేట్రం చేసింది. అయితే పరిశ్రమలో స్థిరంగా ఉండటానికి ఆమె చేసిన పోరాటం చాలా పెద్దదే. ఇప్పుడు భారతదేశంలోనే టాప్ 5 హీరోయిన్లలో ఒకరిగా వెలిగిపోతున్నారు. బాజీరావ్ మస్తానీ-పద్మావత్ -పికూ- పఠాన్ వంటి బ్లాక్ బస్టర్లలో నటించారు చేస్తున్న సినిమా టైటిల్‌నే మర్చిపోతే ఎలా? తాప్సీ పన్ను పింక్ -తప్పడ్ వంటి సామాజిక నేపథ్య చిత్రాలలో శక్తివంతమైన పాత్రలతో పేరు తెచ్చుకున్న తాప్సీ అంతకుముందు సౌతిండస్ట్రీలో తన కెరీర్‌ను ప్రారంభించారు. తాప్సీ పన్ను తెలుగులో ఝుమ్మంది నాదం, తమిళంలో ఆడుకలం చిత్రాలతో అరంగేట్రం చేసిన తర్వాత సౌత్ స్టార్ గా పేరు తెచ్చుకుంది. దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక గొప్ప పేరు తెచ్చుకుంది. సౌత్‌లో సక్సెస్ అయిన తర్వాత బాలీవుడ్‌లో కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంది.

# 'విశ్వంభర' లేనట్లేనా?



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తోన్న 'విశ్వంభర' రిలీజ్ ఇప్పట్లో లేనట్లేనా? వేసవి నుంచి జూన్ తర్వాతకి వాయిదా పడే అవకాశం ఉందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. తొలుత ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయాలనుకున్న సంగతి తెలిసిందే. కానీ 'గేమ్ ఛేంజర్' రిలీజ్ ఉండటంతో? ముందుగానే ఫిక్స్ అయి రిలాక్స్ గా పనిచేసారు. అయితే ఇప్పుడా విరామమే మరింత ఆలస్యం చేసేలా కనిపిస్తోంది. సంక్రాంతి స్కిప్ కొట్టడంతో వేసవి కానుకగా రిలీజ్ అవుతుందని అంతా భావిస్తున్నారు. మేలో రిలీజ్ చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే రిలీజ్ కష్టమేనన్న విషయం లీకైంది. ఈ సినిమాకి సంబంధించి ఇంకా ఐదు రోజుల టాకీ పెండింగ్ ఉంది. అలాగే మరో రెండు పాటలు కూడా పూర్తి చేయాలి. ఆ పాటలకి సంబంధించి విదేశాలకు వెళ్లాలా? సెట్స్ వేసి చేయాలా? అన్న తర్జన భర్జన నడుస్తోందిట. ఒకవేళ ఇదంతా నెల రోజుల్లో చుట్టేసినా? అసలైన గ్రాఫిక్స్ వర్క్ మాత్రం ఎక్కడి కక్కడ పెండింగ్ పడి ఉందిట. ఇప్పటి వరకూ షూటింగ్ పూర్తయినంత వరకూ పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి కాలేదుట. 50 శాతం మాత్రమే కంప్లీట్ అయిందం టున్నారు. ఇంకా పూర్తి చేయాల్సిన సీజీ వర్క్ సగం ఉందని తెలుస్తోంది. ఆ పనులు సమ్మర్ లో గా పూర్తి చేసి రిలీజ్ చేయడం అన్నది దాదాపు అసాధ్యం అంటున్నారు. క్లైమాక్స్ సన్నివేశాలకు సంబంధించి సీజీ కోసం హాంకాంగ్ వెళ్లాల్సి ఉందిట. అక్కడ ఓ 20 రోజుల పాటు సీజీ చేయాల్సి ఉందిట. ఈనేపథ్యంలోనే మేకర్స్ ఫిబ్రవరి వస్తున్నా? సినిమాపై ఎలాంటి రిలీజ్ ప్రకటనా చేయలేదం టున్నారు. జూన్ తర్వాతే రిలీజ్ తేదీ బయటకు వచ్చే అవకాశం ఉందని సమాచారం. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి.

# క్లీవేజ్ అందాలతో మతి పోగొడుతున్న శ్రీముఖి..!



టాలీవుడ్ బుల్లితెర లోని హాట్ బ్యూటీల్లో శ్రీముఖి ఒకరు. హీరోయిన్ కి ఏ మాత్రం తీసుకుపోకుండా ఉంటుంది. బుల్లితెర రాములమ్మ అని ఆమెను ఫ్యాన్స్ ని ముద్దుగా పిలుచుకుంటూ ఉంటారు. ఎలాంటి డ్రెస్ లు వేసినా ఫ్యాన్స్ ని మెస్మరైజ్ చేయగలదు. తెలుగు అమ్మాయి అయినా, ఎక్స్ పోజింగ్ చేయడంలో, క్లీవేజ్ షో చేయడంలో ఏ మాత్రం వెనకాడదు. ఎంత పెద్ద స్టేజ్ అయినా, ఏ మాత్రం తడపడకుండా యాంకరింగ్ చేయగలదు. ఇక, సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది.  సమంత ప్రాజెక్ట్.. రష్మిక చేతిలోకి..? తాజాగా కూడా కొన్ని ఫోటోలు షేర్ చేసింది. ఆరెంజ్ కలర్ లాంగ్ ఫ్రాక్ లో మెరిసింది. అయితే, ఆ డ్రెస్ లో కొంచెం బొద్దుగా కనపడుతోంది. అయితే, ఎక్కువగా ఆమె ఎద అందాలు ఆ డ్రెస్ లో నుంచి స్పష్టంగా కనపడుతున్నాయి. దీంతో, ప్రస్తుతం ఈ ఫోటోలు ఫ్యాన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఆమె డ్రెస్ కి మ్యాచింగ్ గా ఆమె సిల్వర్ జ్యూవెలరీ ధరించడంతో, ఆమె చర్మం పై ఆ జ్యూవెలరీ మరింతగా మెరుస్తోంది. కాగా, ప్యాన్స్ ఆమె అందంపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. అసలు ఇంత అందంగా ఎలా ఉన్నావ్ అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. ఇక, శ్రీముఖి కేవలం యాంకరింగ్ మాత్రమే కాదు, మధ్యలో కొన్ని సినిమాలు కూడా చేసింది. కానీ, హీరోయిన్ గా వర్కౌట్ కాలేదు. దీంతో, బుల్లితెరకు పరిమితమైంది. బిగ్ బాస్ సీజన్ 3లో నూ సందడి చేసింది. ఇప్పటికీ కంటిన్యూస్ గా ఆమె ప్రోగ్రామ్స్ చేస్తూనే ఉంది. రీసెంట్ గా చిరంజీవి భోళాశంకర్ మూవీలో ఓ కీలక పాత్ర లో నటించింది. ఖుషీ సినిమా నడుము సీన్ ని చిరు, శ్రీముఖి చేయడం విశేషం. అయితే, ఈ మూవీ పెద్దగా ఆకట్టుకోలేకపోయింది.

# పూజా బేబీ లవ్‌లో పడిందా.? పడేశారా..?



బుట్ట బొమ్మ పూజా హెగ్డే లవ్‌లో పడిందట. ప్రస్తుతం ముంబై మీడియాలో ఇది హాట్ టాపిక్ గా మారింది. క్రికెటర్ తో పూజా బేబ్ ప్రేమలో ఉందని త్వరలోనే అమ్మడు పెళ్లి కూడా చేసుకుంటుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఎలాంటి ఆధారాలు లేకుండా పూజాపై వస్తున్న ఈ న్యూస్ ఆమె ఫ్యాన్స్ ని కంగారు పెట్టిస్తున్నాయి. బాలీవుడ్ లో సినిమాలు చేస్తున్నా సరే వాటి ఫలితాలు ఏవి పూజాకి హ్యాపీ నెస్ ని ఇవ్వలేదు. అసలే అక్కడ కెరీర్ కష్టంగా ఉందని భావిస్తున్న అమ్మడికి మళ్లీ ప్రేమలో ఉంది పెళ్లి చేసుకుంటుంది అంటూ న్యూస్ రావడం షాకింగ్‌గా ఉంది.   సమంత ప్రాజెక్ట్.. రష్మిక చేతిలోకి..? ఇంతకీ పూజాతో ప్రేమలో ఉన్న ఆ క్రికెటర్ ఎవరంటే మాత్రం చెప్పట్లేదు. పూజా ఏం చేసినా సరే ముంబై మీడియా ఒక కన్ను వేసి ఉంచుతుంది. తెలుగులో స్టార్ క్రేజ్ తెచ్చుకున్న పూజా పట్ల ముంబై మీడియా ఎప్పుడు ఏదో ఒక విషయం మీద టార్గెట్ చేస్తూనే ఉంది. బాలీవుడ్ లో పూజా ఫెయిల్ అంటూ కథనాలు రాయడమే కాకుండా అన్ ఫిట్ ఫర్ బాలీవుడ్ అనే స్టోరీస్ కూడా వచ్చాయి. ఇక ఇప్పుడు ఏకంగా పెళ్లికి రెడీ అంటూ పూజాపై కథనాలు అల్లేస్తున్నారు. సెలబ్రిటీస్ పర్సనల్ విషయాల మీద అసలేమాత్రం ఇన్ఫర్మేషన్ లేకపోయినా సరే తమకు తోచినట్టుగా రాసేయడం మీడియాకు అలవాటుగా మారింది. ముఖ్యంగా సోషల్ మీడియా వచ్చాక ఇది ఎక్కువైంది నిజంగానే పూజా ప్రేమలో ఉంటే అది చెప్పేందుకు ఆమె అసలు వెనకాడదని చెప్పొచ్చు. మరి అలాంటిది ఆమెను ఓ హీరోతోనో, క్రికెటర్ తోనో లింక్ చేస్తూ వార్తలు రాయడం మాత్రం కరెక్ట్ కాదు..  ప్రభాస్ ఎదుగుదలపై కంగన మనసులో మాట! ఇక అమ్మడి సినిమాల విషయానికి వస్తే తెలుగులో గుంటూరు కారం ఛాన్స్ వదులుకున్న తర్వాత మరో అవకాశం రాబట్టుకోలేని పూజా తెలుగులో ఎలాగైనా మళ్లీ వరుస సినిమాలు చేయాలని చూస్తుంది. గుంటూరు కారం హీరోయిన్ ఛాన్స్ పోయినా ఆ సినిమాలో స్పెషల్ సాంగ్ చేస్తుందన్న టాక్ వినిపిస్తుంది. టైర్ 2 హీరోల సినిమా అవకాశాలు వస్తున్నా పూజానే కావాలని వాటిని పక్కన పెడుతున్నట్టు తెలుస్తుంది. ఇలాంటి టఫ్ టైం లో వచ్చిన అవకాశాన్ని వాడుకోవాలి కానీ అలా కాదనుకుంటూ పోతే ఆమెకే రిస్క్ అని చెప్పొచ్చు. పూజా ఫ్యాన్స్ మాత్రం పెళ్లి వార్తలపై అప్సెట్ లో ఉన్నారు. పూజా మరికొన్నాళ్లు సినిమాలు చేయాలని వారు భావిస్తున్నారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 22-5-2025

07



## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి





**ఎల్బీనగర్ నీలగిరి వార్త మే 21):**
భారత మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకొని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గారు బుధవారం గాంధీభవన్లో రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంను సందర్శించారు. రక్తదానం చేసిన యువతను అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు.

## ఫాగింగ్ పై ఎంటమాలజీ సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్ నీలగిరి వార్త మే 21):**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు ఎంటమాలజీ సిబ్బంది ప్రతి డివిజన్ లో నిర్వహిస్తున్న ఫాగింగ్ పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహణ పై హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ లోని కమలా నగర్ సంక్షేమ సంఘం భవనము నందు ఏంటమాలజి అధికారులతో సమావేశమయ్యారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫాగింగ్ పైలెట్ ప్రాజెక్ట్ నామమాత్రంగా కాకుండా డివిజన్ లోని ప్రతి కాలని లో ఫాగింగ్ చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని ఏంటమాలజి అధికారులకు వారు తెలపడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు రాజ్ కిరణ్ రెడ్డి , ఏంటమలజీ ఏఈ రవీందర్ , ఈఎఫ్ఏ ప్రసాద్ , మరియు కమలానగర్ కాలనీ అధ్యక్షులు టివిరావు, ప్రధాన కార్యదర్శి సుబ్బా రావు ,మరియు కాలని సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

## పాడి ప్రొక్యూర్మెంట్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
బుధవారం ఖిలా వరంగల్ మండలంలోని తిమ్మాపూర్ నక్కలపల్లి రోడ్డు లోని పద్మావతి ఇండస్ట్రీ మహాలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్, పర్వతగిరి మండలం కొంకపాక, చౌటపల్లి, జమాల్పూర్ గ్రామాల్లోని పాడి ప్రొక్యూర్మెంట్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లనుండి వచ్చిన ధాన్యాన్ని లారీ ట్రాన్స్ పోర్ట్ ల ద్వారా త్వరగా దిగుమతి చేయాలని మిల్లర్లకు ఆదేశించారు.వాతావరణ మార్పుల నేపథ్యంలో ధాన్యం తడిసిపోకుండా, టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని,తడిసిన ధాన్యాన్ని వెంటనే ఎండబెట్టి తడి ఆరిన ధాన్యాన్ని మిల్లు లకు చేర్చేందుకు ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో డిసిఓ నీరజ, డిఎంసివిల్ సప్లై అధికారి సంధ్యారాణి మిల్లర్ యజమాన్యం సంబంధిత పిపి సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**హయత్ నగర్ నీలగిరి వార్త మే 21:**
భారత మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ 34వ,వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని రవీందర్ గౌడ్ అధ్వర్యంలో బుధవారం హయత్ నగర్ లోని తొర్రూర్ రోడ్డు చౌరస్తా లోని సాయి బాబా దేవాలయ సమీపంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరంటోత్ పాండు నాయక్, మేగవత్ గోవర్ధన్ నాయక్, ఎర్ర మహేందర్ ,దాసరి మోని శ్రీను, ముద్దగోని నగేష్, ఎల్బీనగర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మనోజ్ నేనావత్, జైపాల్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీచుపల్లి బ్రాహ్మణ సత్రాన్ని కాపాడుకుందాం

**ట్రస్ట్ డీడ్ సవరణపై సభ్యుల ఆగ్రహం**

**ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శుల అక్రమ తొలగింపు,**

**విబేధాలు ఉంటే సత్రం నిర్వహణ నుంచి తప్పుకోవాలని సూచన**

**జూన్ 10వ తేదీన ట్రస్ట్ జనరల్ బాడీ సమావేశంలో తుదినిర్ణయంప్రకటన**



**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త**
వనపర్తి, గద్వాల జిల్లాల సరిహద్దు క్షేత్రం అయిన బీచుపల్లి ఆంజనేయ స్వామి క్షేత్రంలో నెలకొల్పిన శ్రీ ఆంజనేయ బ్రాహ్మణ నిత్య అన్నదాన ట్రస్ట్ సభ్యుల మధ్య నెలకొన్న విభేదాల వల్ల బ్రాహ్మణుల సత్ సంకల్పం దెబ్బతింటున్నదని ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.బీచుపల్లి అన్నదాన ట్రస్ట్ భవన్ లో ట్రస్ట్ అధ్యక్ష , కార్యదర్శులు ఓరుగంటి మనోహర్ శర్మ, జోషి గోపాల శర్మల అధ్యక్షతన కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గంలోని మెజారిటీ సభ్యులు హాజరై ట్రస్ట్ విబేధాలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బీచుపల్లి అన్నదాన ట్రస్ట్ ఎంతో ఉన్నతమైన ఆశయం తో ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. బీచుపల్లి క్షేత్రంలో శుభ అశుభ కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా నిత్యం అన్నదానం చేస్తూ బ్రాహ్మణులకు ట్రస్ట్ సేవలందించాలని విరివిగా విరాళాలు అందించినట్లు గుర్తు చేశారు.అయితే తొలుత ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు సత్రం అభివృద్ధికి కృషి చేశారని అభినందించారు. ఇలా 19 సంవత్సరాల పాటు ట్రస్ట్ పై నమ్మకంతో ఎన్నో బ్రాహ్మణ కుటుంబాలు బీచుపల్లి అన్నదాన సత్రానికి బాసటగా నిలుస్తూ వివిధ రూపాల్లో సాయం అందించారని చెప్పారు. దీంతో ఊహించని విధంగా ట్రస్ట్ ఆస్తులు రూ.కోట్లకు చేరుకున్నాయని, ఈ తరుణంలో మరింత బాధ్యతగా ఉండాల్సిన ట్రస్ట్ సభ్యులంతా ట్రస్ట్ నిబంధనలు పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం సభ్యులతో సమావేశాలు నిర్వహించటంతో పాటు జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకోవల్సింది పోయి తమ స్వంత సత్రం అన్న రీతిగా వ్యవహరించారని విమర్శించారు. స్వంత నిర్ణయాలు తీసుకోవటాన్ని కార్యవర్గ సభ్యులు తప్పుపట్టారు. ట్రస్ట్ లోని వ్యవస్థాపక సభ్యులపై అందరికీ ఎంతో గౌరవం ఉన్నదని పేర్కొన్నారు. అయితే సత్రం ట్రస్ట్ సభ్యుల మధ్య ఆధిపత్య పోరు కారణంగా ఇటీవల అనేక పరిణామాలు వరుసగా చోటు చేసుకోవటం బాధాకరమని అన్నారు. ఇటీవల సత్రానికి వారం రోజుల పాటు తాళం వేయటం వల్ల ఇక్కడి వచ్చిన బ్రాహ్మణులు ఆకలితో వెనుతిరిగారని కార్యవర్గ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ క్రమంలో కార్యవర్గ సభ్యులు అత్యంత సమావేశం ఏర్పాటు చేసుకోవటం జరిగిందని చెప్పారు. ఈ తరుణంలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించాల్సిన అగత్యం ఏర్పడిందని, జూన్ పదో తేదీన ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యుల సమక్షంలో జనరల్ బాడీ సమావేశానికి నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.
గతంలో జరిగిన అంశాలను పక్కనపెట్టి, సత్రం బాగుకోసం అందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ట్రస్ట్‌కు పదకొండు వేల నూట పదహార్లు చెల్లించి శాశ్వత సభ్యులుగా చేరిన వారితో పాటు సంస్థ శ్రేయస్సు కోరుకునే వారు జనరల్ బాడీ సమావేశానికి హాజరు కావాలని కోరారు.
గత 2021నాటి జనరల్ బాడీ సమావేశంలో ప్రవేశ పెట్టిన లెక్కలు అన్నీ ఆమేదింపబడ్డాయనీ, అప్పటి నుంచి 2025 మార్చి వరకు లెక్కలను ట్రస్ట్ కోశాధికారి,అధ్యక్ష కార్యదర్శులు జనరల్ బాడీ ముందు ప్రవేశ పెట్టాలని మంగళవారం నాటి కార్యవర్గ సమావేశం తీర్మానించింది. కార్యవర్గ సమావేశంలో సభ్యులు వారనాసి రాంప్రసాద్ శర్మ, గందూరి ప్రవీణ్ కుమార్, బక్షి శ్రీధర్ రావు, సిద్దాంతి రమేష్ శర్మ, రామారావు, కందూరి శ్రీనివాస్ మూర్తి,గొండ్యాల రాఘవేంద్ర శర్మ, ఆత్మకూరు నాగరాజు శర్మ, పల్లా శ్రీనివాస శర్మ తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# మండల సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

**జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**



**హనుమకొండ నీలగిరి వార్త.**
బుధవారం ఆత్మకూరు మండలం కేంద్రం లోని స్వర్ణ భారతి మండల సమైక్య ద్వారా పాఠశాలలకు యూనిఫాం అందించే యూనిఫామ్ తయారీ చేయు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సమైఖ్య సంఘాల మహిళలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తి ద్వారా రోజుకు ఎనిమిది గంటలు పని దినములలో 24 పాఠశాలలకు చెందిన యూనిఫాంలు తయారుచేయడాన్ని ఆమె అభినందించారు. పాఠశాలలు తెరిచేనాటికి యూనిఫామ్‌లు తయారు చేయడం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలను గ్రూపుల వారిగా ఏర్పడి సమైక్యంగా ఏ పని చేపట్టినప్పటికీ విజయం సాధించడం తధ్యమని ఆమె అన్నారు. యూనిఫామ్ తయారు చేయడంలో మరింత వేగం పెంచి సకాలంలో దుస్తులు అందించే విధంగా మహిళలు కృషి చేయాలని ఆమె తెలిపారు. అనంతరం స్వర్ణ భారతి మండల సమైక్య కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఇక్కడ శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశం కల్పించేలా సంబంధిత కంపెనీలతో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. హనుమకొండ జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కంపెనీలో అవకాశం రాని మహిళలు నిరుత్సాహ పడవద్దు మండల సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం శక్తితో ఉపాధి పొందవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు.డిఆర్డిఓ మేనశ్రీను మాట్లాడుతూ మెగా టెక్స్టైల్ పార్కులో శిక్షణ పూర్తి అనంతరం ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకుగాను శిక్షణ కాలములో పూర్తి నైపుణ్యం పొందే విధంగా మహిళలు కృషి చేయాలని ఆయన తెలిపారు.
ఉద్యోగ అవకాశాలు రానివారు నిరుత్సాహపడ కుండా వారిని నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ భాస్కర మూర్తి, ఎంపిఓ విమల, ఏపిఎం లలిత, మహిళా సమాఖ్యలు తదితరులు పాల్గొన్నారు.

# డిసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే.**

**నయీం నగర్ నాలా, మంగలి వాగు**

**నాలాల పరిశీలన**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
నాలల డిసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం హనుమకొండ పరిధిలోని నయీమ్ నగర్ నాల, మంగలి వాగు బ్రిడ్జి నాలాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి డిసిల్టింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటకు ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు విస్తృతంగా కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో హనుమకొండ పరిధిలో వెంటనే డిసిల్టింగ్ ప్రక్రియను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని, భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో నీరు సాఫీగా వెళ్లిపోవడానికి వీలుగా హిటాచి ల ద్వారా పూడిక తీత ప్రక్రియ చేపట్టి ఎలాంటి ఆటంకాలు లేకుండా వరదనీరు సాఫీగా వెళ్ళిపోయేలా ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నాలాల్లో పూడికతీత ప్రక్రియ వేగవంతంగా పూర్తి కావడానికి కృషి చేయాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ రాజకుమార్ ఏఈ హరికుమార్ వర్క్ ఇన్స్పెక్టర్లు హరికృష్ణ రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో తిరంగ్ యాత్ర ర్యాలీ

**ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:**
ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా పట్టణంలో మేము సైతం దేశం కోసం అంటూ భారత భద్రత బలగాలకు సంఘీభావంగా తిరంగ్ యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారత దేశ శక్తిని ప్రతిభను ప్రపంచమంతా కీర్తిస్తుంటే దేశంలో ఉన్న కొంత మంది ద్రోహులు మాత్రం మన సైనిక శక్తిని అవమానపరుస్తూ మా



ట్లాడుతున్నారని అన్నారు. స్వయంగా శత్రుదేశ అధ్యక్షుడే చాలా నష్టపోయామని చెప్పిన మన దేశంలో ఉంది శత్రుదేశ అధికార ప్రతినిధులలా దిగజారి మాట్లాడేవారికి ప్రజలక్షేత్రంలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. భారత భద్రతా బలగాలకు దేశ ప్రజలు మున్ముందు కూడా ఇలానే సంఘుభావంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుచిత్ర పాసి, శివ కుమార్ ఖండేల్వాల్, రేవల్ల నాగరాజు, రాహుల్ కొలరియా తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రనగర్ పురుషుల పొదుపు సంఘం 18వ వార్షిక మహాసభ

. సంఘంలో 122 మంది సభ్యులు

. 18సం"నుండి 24లక్షల పొదుపు సంఘం ఆదాయం



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి
మండలంలోని ఇంద్రనగర్ గ్రామంలో పురుషుల పొదుపు సంఘం 18వ వార్షిక మహాసభను సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు సభ అనంతరం ఇంద్రనగర్ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా దాసారపు రాజమౌళిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్య క్షులుగా మిట్టపల్లి పవన్ పాలకవర్గ సభ్యులుగా తాడూరి కుమారస్వామి కడారి మురళి అంబాల రాజు కడారి ఎల్లయ్య అంబాల రమేష్ మిట్టపల్లి దినేష్ కడారి అనిల్ కడారి సుధాకర్ సాతూరి సురేష్ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు దేవాకరి కిష్టయ్య సంఘ ఎన్నికల అధికారి కంచర్ల కిష్టయ్య సమితి గణకులు పోలు పూర్ణచందర్ సంఘ గణకుడు కోరే రవి గొర్రె అశోక్ రత్నాకర్ రెడ్డి అల్లి కిరణ్ రాజు సంఘసభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్ మండల తలరాతన మారుస్తున్న నాయకుడు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్

లింగంపేట్ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్.



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
లింగంపేట్ గ్రామంలో శాసనసభ్యులు మదన్మోహన్ ఇందిరమ్మ ఇల్లు భూమి ప్రారంభించిన సందర్భంగా లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం ఆలోచించే నాయకుడు మదన్మోహన్ అని ఇలాంటి నాయకుని ఇప్పుడు చూడలేదని మా లింగంపేట్ సమస్యలను చెప్పిన వెంటనే పరిష్క రిస్తున్న మా నాయకుడు మదన్మోహన్‌కి కృతజ్ఞతలు అని బుర్ర నారా గౌడ్ తెలియజేయడం జరిగింది.

## వేములవాడ రాజన్న గుడి చెరువులో రెండు మృతదేహాలు లభ్యం : సీఐ వీరప్రసాద్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజన్న గుడి చెరువులో రెండు గుర్తు తెలియని మృతదేహాలు బుధవారం మధ్యాహ్నం లభ్యమయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను గజ ఈతగాళ్ల సహాయంతో పోలీస్ వారు వెలికి తీసినారు, మృతులు ఒకరు అందజా 55-60 మరొకరు 35-40 సం వరకు ఉండొచ్చు ప్రమాద వశత్తు పడి మరణించినట్లు గా అనుమానిస్తున్నాం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

## వివాహ వేడుకలకు హాజరైన చల్మెడ

వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన తిప్పని రాములు-లింగవ్వ కూతురు వివాహం రామన్నపేటలో జరగగా ఈ వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు వారి వెంట సీనియర్ నాయకులు చిలుక పెంటయ్య, బైరగోని రమేష్ బత్తుల కమలాకర్ దుమ్ము అంజయ్య, పోతరాజు నగేష్ పోతరాజు తిరుపతి అజయ్ ఏరెడ్డి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా లక్ష నాగవల్లి దళార్చన (తమలపాకుల పూజ)



నీలగిరి వార్త, సూర్యాపేట:-
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా 4 వ రోజు బుధవారం వేద పండితులు ధరూరి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా లక్ష నాగవల్లి దళార్చన(తమలపాకులతో ) నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి తెల్లవారుజామునే ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. స్వామి వారికి 11 పర్యాయాలు వేద పండితులు సామూహిక శ్రీరామ సహస్ర నామాలు పటిస్తూ లక్ష తమలపాకులతో స్వామికి పూజలు నిర్వహించారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో బాగంగా గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున 3 గంటల నుండి భానుపురి హనుమాన్ చాలీసా భక్త బృందం, హనుమత్ దీక్ష భక్త బృందం, హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం చే 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. తదుపరి ఆరగింపు,మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, దరూరీ శ్రీధరాచార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు, ధరూరి సంతోష్ కుమార్ ఆచార్యులు ,మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉప్పల లలిత మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తొనుకునూరి వెంకటేశ్వర్లు, గజ్జి కృష్ణయ్య, గుండా గోపికృష్ణ, నోముల శ్రీనివాస్, శ్రీరంగం రాము,కొత్త రజిని, పబ్బా ప్రమీల,నోముల విమల, కక్కిరేణి పద్మ, పబ్బా జయప్రద, పోతుగంటి సునీత, పబ్బా సంధ్య, తెడ్ల పల్లవి, బచ్చు నీరజ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన ఉమ్మడి మేడిపల్లి మండల ప్రజాల చిరకాల కోరిక

మేడిపల్లి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరి అయి కళాశాల ప్రారంభం సమావేశం ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, హాజరైన జిల్లా కలెక్టర్ బి .సత్య ప్రసాద్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
గత కొన్ని సంత్సరాల ఉమ్మడి మేడిపల్లి మండల ప్రజల చిరకాల కోరిక మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు అయిన నేపథ్యంలో బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలోనీ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ప్రయివేటు కళాశాలకు ధీటుగా ప్రభుత్వ కళాశాల బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు కాగ తమ చిరకాల వాంఛ నెరవేరనున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ తరగతులు

ఐదు రోజులపాటు వృత్యాంతర శిక్షణ తరగతులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ బాల బాలికల ప్రభుత్వ పాఠశాలల్లో చందుర్తి రుద్రంగి వేములవాడ రూరల్ అర్బన్ మండలంలో పనిచేస్తున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు వృత్యాంతర శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకు మండల విద్యాధికారి భూక్య బన్నాజి హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడం నాణ్యమైన విద్యను అం దించడం కోసం ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా ఈ యొక్క శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. ఇది పిల్లలలో అభ్యసన సామర్థ్యం పెంపుదలకు ఉపయోగపడుతుందని ఇలాంటి చక్కని శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ లు చక్రపాణి రామ చంద్రం రాజు సదానందం కమలాకర్ రెడ్డి వెంకటేష్ కిషన్ నిర్మల శిక్షణ ఆర్గనైజర్ ఇంచార్జ్ కృష్ణ పట్టణ సిఆర్పి ఆకుల శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారత దేశానికి రాజీవ్ గాంధీ సేవలు ఆదర్శనీయం



రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

పట్టణ అర్బన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ పిల్లి కనకయ్య



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ పట్టణం తిప్పాపురం లోనీ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు. సైన్స్‌ని ప్రోత్సహించారు టెలికాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారన్నారు. శాంతి ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారనీ తెలిపారు.
ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారన్నారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం ఇండియా మరియు శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారనీ తెలిపారు. ఈ కార్యక్రమలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, కత్తి కనకయ్య, వస్తాది కృష్ణ, ఎర్రం ఆగయ్య, చిలివేరి శ్రీనివాస్, తోట రాజు సాబీర్, నాగుల మహేష్ అక్కనపెల్లి నరేష్, అనపట్ల ప్రభాకర్ ముప్పిడి శ్రీధర్ వలి నాగుల రాము దాడి మల్లేశం అరుణ్ తేజ చారి అంబటి చందు కొత్త అనిల్ ఎర్ర శ్రీనివాస్ బొమ్మ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి (లింగంపేట్ గ్రామం):-
లింగంపెట్ మండల మాలపాటి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి కూతురు వివాహ వేడుకకు మెదక్ లోని వినాయక కన్వెన్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్.

## పెద్దమ్మతల్లి విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
లింగంపేట్ మండలం పర్మల్ల గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమంలో ఆహ్వానం మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకుని మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పెద్దమ్మతల్లిని కోరుకోవడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు .లింగంపేట్ టౌన్‌లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని మరియు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్ ఎంపీ ఓ మలహరి. పంచాయతీ సెక్రెటరీ శ్రావణ్ కుమార్ లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు ,రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫీయుద్దీన్. లింగంపేట్ టౌన్ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్. మండల నాయకులు వంజరి ఎల్లమయ్య నాగేష్. రాజు. అట్టెం శ్రీనివాస్. సాయిరాం. కిరణ్. రవి. తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి ఉషా గౌడ్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఎల్లారెడ్డిలో జరిగిన మత్తమాల గ్రామానికి చెందిన సంతోష్ గౌడ్ పిల్లల పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న మత్మాల్ విలేజ్ యూత్ ప్రెసిడెంట్ చిత్తరంజన్ విలేజ్ ప్రెసిడెంట్ సాల్మన్ , పాల్గొన్నారు మరియు గ్రామ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి ,ఉష గౌడ్ పాల్గొనడం జరిగింది.

## సంపత్ గౌడ్‌లో ఘనంగా సన్మానం చేసిన మండల గౌడ నాయకులు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



ఎల్లారెడ్డి నియో జకవర్గంలోని లింగంపేట్ గ్రామం లో తెలంగాణ జాగృతి యువజన విభాగం అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన సంపత్ గౌడ్ ను నాగిరెడ్డి పేట్ మండల గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ కూడా మాట్లాడుతూ ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా తన్ను సంప్రదిం చవచ్చని తనకున్న పరిధిలో ఎలాంటి సహాయం చేయడానికి అయినా తన ముందుంటానని తెలియజేయడం జరిగింది.

## విన్నూత్న రీతిలో ఎడ్యుకేషన్ ఫెయిర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
తెలంగాణ విద్యా సమితి మరియు టెక్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో కరీం నగర్ పట్టణంలో జూన్ 8వ తేదీ, ఆదివారం రోజున ఆస్ట్రా కన్వెన్షన్ సెంటర్, పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు మొట్ట మొదటి సారిగా విన్నూత్న రీతిలో ఎడ్యుకేషన్ ఫెయిర్ విద్యా ఉత్సవం నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం లో తెలంగాణాతో పాటు ఇతర రాష్ట్రాల నుండి ప్రముఖ యూనివర్సిటీలు పాల్గొంటున్నాయి. విద్యార్థులు నేరుగా వారికి నచ్చిన యూనివర్సిటీ /కాలేజీలో ఇంజనీరింగ్ %డ% మెడిసిన్ అడ్మిషన్స్ పొందవచ్చు. ఈ అవకాశాన్ని కరీంనగర్ పరిసర ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణా విద్యా సమితి కరీంనగర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమం సంబంధించి బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌసు ఆలంని వారి ఆఫీసులో కలిసి వారితో ఎడ్యుకేషన్ ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమములో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశానికి రాజీవ్ గాంధీ సేవలు ఆదర్శనీయం

### పిఎసిఎస్ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్



నీలగిరి వార్త:-
రాజీవ్ గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం తన ప్రాణాన్ని పణంగా అర్పించిన నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అలాంటి గొప్ప నాయకుడు కోల్పోవడం దేశానికి లోటు అని ఆమె తెలియజేయడం జరిగింది. భారతదేశాన్ని ఐటి రంగంలో ఈరోజు ఈ ఘనత సాధించింది అంటే 1990 ఆ టైంలో రాజీవ్ గాంధీ చేసిన కృషి వల్లనే ఈరోజు భారతదేశం ఐటీ రంగంలో ఈ స్థానంలో ఉందని. అంతేకాకుండా ఉగ్రవాద సంస్థ ఎల్టిటిఈ తమిళ తీవ్రవాద సంస్థ వల్ల దేశ భద్రతకి ముప్పు వస్తుందని అని దాని పీచుముడి అణచివేశాడు. తర్వాత ఆ తీవ్రవాద సంస్థ వల్ల గొప్ప నాయకుని కోల్పోయామని మత్తమాల ప్రశాంత్ గౌడ్ తెలియజేయడం జరిగింది.

## సత్రం అభివృద్ధికి నా సర్వశక్తుల కృషి చేస్తా: సంగన్న గారి రవీందర్ గౌడ్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
లింగంపేట్ గ్రామంలో వేములవాడ సన్నిధిలోని అఖిల భారత రేణుక ఎల్లమ్మ నిత్య అన్న సత్రం డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అభిమానులు శుభాకాంక్షలు తెలియజేసిన సందర్భంగా సంగన్న గారి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ. ఆజన్మాంతం గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, అంతేగాకుండా సత్రం నాకిచ్చిన రెండు సంవత్సరాల పదవీకాలంలో సత్రాన్ని ముందుకు తీసుకుపోవడానికి నా సర్వశక్తుల కృషి చేస్తానని, మన గౌడ సంఘానికి గౌడ నాయకులకు ఆజన్మాంతం రుణపడి ఉంటారని ఎవరికీ సహాయం కావాలన్న అందరికి అందుబాటులో ఉంటానని రవీందర్ గౌడ్ తెలియజేయడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో మూత్రశాలలు నిర్మాణానికి నిధులు మంజూరు



### జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.రాజు


కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
ప్రభుత్వ జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత, ఉన్నత (83) పాఠశాలల్లో చదువుతున్న బాలికల విద్యార్థుల కోసం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద (114) మూత్రశాలలు నిర్మించడానికి యుద్ధ ప్రాతిపదికన 228.00 లక్షల రూపాయలు అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ మంజూరు చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను జిల్లా విద్యాశాఖ పక్షాన, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.రాజు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గురువారం జరిగే హిందూఏక్తాయాత్రను విజయవంతం చేయండి

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్





వేములవాడ లో బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ హిందూ సంఘటితం కొరకు గత 15 సంవత్సరాలుగా హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్లో కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించే హిందూ ఎగ్తయాత్రను వేములవాడ పట్టణం నుండి పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు హిందువులందరం కూడా బంధువులుగా ఏకతాటిపై గురువారం జరిగే హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్క హిందూవు పై ఉందని ఆయన తెలియజేశారు.

## దివ్యాంగుల సమస్యలు తీర్చండి

### మేకల అశోక్ కుమార్ ముదిరాజ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శేరిలింగంపల్లి నియోజకవర్గం దివ్యాంగుల సమస్యలు తీర్చాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ ముది రాజ్‌తో పాటు బంజారాహిల్స్‌లోని వారి కార్యాలయంలో కలిసిన శేరిలింగంపల్లి దివ్యాంగుల అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ నియోజకవర్గంలో దివ్యాంగుల కు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక కేవలం పింఛన్ల పైనే ఆధారపడి బ్రతుకుతున్నారని చాలామంది స్వయం ఉపాధి లేక పింఛన్ల మీద బ్రతకడం కష్టంగా ఉందన్నారు. దివ్యాంగుల స్వయం ఉపాధి సంక్షేమ భవనం కట్టించాలని దాని ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కోరారు. దివ్యాంగులు స్వశక్తితో ఎదగడానికిసహకరించాలని అన్నారు.

## డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ సమావేశము

### జిల్లా కలెక్టరు ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన జరిగింది.





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ సమావేశము తేదీ:21.05.2025 నాడు గౌరవనీయులైన జిల్లా కలెక్టరు ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన జరిగింది.
ఈ సమావేశములో హస్గుల్, కుర్లా గ్రామాలకు స్టానిక అవసరాలకు సంబంధించి ఇసుక లభ్యత , దాని పర్యావరణ అనుమతులు, మట్టికీ సంబంధించి కనీస పరిమాణములో స్థానిక అవసరాలకు తహసిల్దారుల కు అనుమతి ఇచ్చి సులబమైన పద్ధతి మరియు ఇసుక రవాణా నియంత్రించడంలో చెక్ పోస్టులు పెట్టేందుకు కావల సిన ఏర్పాట్ల గురించి మొదలగునవి చర్చించడము జరిగింధి.
ఈ సమావేశములో అదనపు కలెక్టర్ వి. విక్టర్ అదనపు కలెక్టర్, కె.ఎన్. రెడ్డి, అడిషనలు ఎస్పీ, నాగేశ్, సహాయ సంచాలకులు గనులు మరియు భూగర్భ శాఖా (ఇంచార్జ్), సతీశ్ యాదవ్, జిల్లా భూజల శాఖా, సాలుమాను, ఇ.ఇ. ఇరిగేషన్ శాఖా, శ్రీనివాస్ మరియు ఇతర అదికారులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో అస్తవ్యస్తంగా డ్రెయినేజీలు

### వానొచ్చెనంటే వరదొస్తది..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి ప్రజలు వర్షం అంటే వణికిపోతున్నారు. కొద్దిపాటి వాన పడిందంటే చాలు పట్టణంలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. చిన్నపాటి వానకే పలు కాలనీల్లోకి వరద నీరు ముంచెత్తుతుంది. డ్రెయినేజీలు సక్రమంగా లేక కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. తిరిగి వర్షాకాలం సీజన్ మొదలైన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.
కామారెడ్డి జిల్లా కేంద్రం రోజురోజుకు విస్తరిస్తోంది. కానీ అందుకు తగినట్లు వసతులు పెరగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రం కావడంతో పట్టణ రూపురేఖలు మారిపోతాయని, సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు భావించారు. కానీ, ఇప్పటికీ డ్రెయినేజీలు సక్రమంగా నిర్మించకపోవడంతో వానాకాలంలో పలు కాలనీలు వరద నీటిలో చిక్కుకుంటున్నాయి. ఇళ్లలోకి వరద నీరు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.
నీట మునుగుతున్న కాలనీలు, పట్టణంలోని విద్యానగర్, అశోక్ నగర్, బతుకమ్మ కుంట కాలనీలు ఏటా వానాకాలంలో నీట మునుగుతున్నాయి. వరద నీరు వెళ్లే మార్గం లేక ఇళ్లలోకి నీరు చేరుతోంది. డ్రెయినేజీ నీరు, వరద నీరు ఇళ్లలోకి చేరగా.. ప్రజలు ఈ సీజన్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షం కురిసిన ప్రతీసారి నిజాంసాగర్



చౌరస్తా వద్ద రోడ్డుపై నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

**ఏళ్లుగా పరిష్కారం శూన్యం**

కామారెడ్డి మున్సిపాలిటీలో ఏడు గ్రామాల విలీనంతో పట్టణం మరింత విస్తరించింది. కానీ వరద నీటి సమస్య పరిష్కారానికి మాత్రం అధికారులు చర్యలు చేపట్టడం లేదు. పట్టణంలో అరగంట పాటు వర్షం కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో అడుగు లోతులో వరద నీరు నిలుస్తోంది. ఈసారి ముందస్తు వర్షాలు మొదలయ్యాయి. అయినప్పటికీ.. ఆయా ప్రాంతాల్లో ఇప్పటి వరకు వరద కాల్వల నిర్మాణం చేపట్టలేదు. దీంతో ఈ సీజన్లో కూడా తమకు వరద నీటితో ఇబ్బందులు తప్పవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కేసుల దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కనబర్చి పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన చందుర్తి పోలీస్ స్టేషన్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న చందుర్తి ఎస్.ఐ అంజయ్య.
రాష్ట్ర స్థాయిలో మొదటి 10 స్థానాల్లో రెండవ స్థానంలో నిలిచినందుకు అధికారులను సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో ఉత్తమప్రతిభ కనబర్చి త్వరగతిన నెరపరిశోధన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించడంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా పరిధిలోని చందుర్తి పోలీస్ స్టేషన్ రెండవ స్థానం గుర్తింపు పొందడం జరిగిందని ఈసందర్భంగా ఇవ్వాళ హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో పోలీస్ ఉన్నతాధికారుల నుండి ప్రశంసా పత్రాలను అందుకోవడం జరిగిందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకు రావడంలో కృషి చేసిన అధికారులు వేములవాడ సబ్



డివిజన్ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి చందుర్తి సర్కిల్ సి.ఐ వెంకటేశ్వర్లు ఎస్.ఐ అంజయ్య సిబ్బందిని అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేసిన ఎస్పీ. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

## నేను బతికినంతవరకూ ఎల్లారెడ్డికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు తీసుకురావడమే నా లక్ష్యం: ఎమ్మెల్యే మదన్ మోహన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి :-
ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మంజురు పాత్రలు అందచేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ .లింగంపేట మండల కేంద్రంలో రైతు వేదిక నందు మండల పరిధిలోని గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సుమారు 400 కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. ఇందులో భాగంగా ఈరోజు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మోహన్ మంజురు పత్రాలు అందచేసారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియో జకవర్గ పేదలు సొంత ఇంటి కల కలగనే మిగిలిపోయింది. గత ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల ఎల్లారెడ్డి నియో జకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మిం చలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయి అని తెలిపారు. ప్రజ లకు సొంత ఇంటి ఉండడం ఒక కల. ప్రజలు అందరు తమకు



సొంత ఇల్లు ఉండాలని కోరుకుంటారు. గ్రామాల్లో ఇంటి నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేసినందుకు చాల సంతోషంగా ఉంది అని అన్నారు.

## లక్ష్మీ దీప్తికి గణితంలో పీ.హెచ్.డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని వెంకట లక్ష్మీ దీప్తి డాక్టరేట్ కు అర్హత సాధించారు. నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యల గణిత నమూనా, విశ్లేషణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె చేసిన పరిశోధన అనువర్తిత గణితం, ద్రవ డైనమిక్స్ రంగానికి గణనీయమైన సహకారాన్ని సూచిస్తోంది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.
4వ-ఆర్డర్ రంజ్-కుట్టా పద్ధతి, షూటింగ్ టెక్నిక్ తో మ్యాట్ ల్యాబ్, మాథమెటికాలోని సిమ్యులేషన్ల ద్వారా ఆమె కనుగొన్న విషయాలు, ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో వినియోగించేందుకు గాను విలువైన అంతర్దృష్టులను అందిస్తాయన్నారు. ఈ పరిశోధనలో భాగంగా, ఆమె ఆరు పరిశోధనా పత్రాలను ప్రముఖ జర్నల్లలో ప్రచురించినట్టు తెలియజేశారు.
డాక్టర్ లక్ష్మీ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



డాక్టర్ లక్ష్మీదీప్తి సాధించిన విజయం, అధిక-ప్రభావ పరిశోధనలను ప్రోత్సహించడంలో, సైన్స్, ఆవిష్కరణలలో భవిష్యత్తు నాయకులను పెంపొందించడంలో గీతం యొక్క అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.

## కొడుకును హతమార్చిన తండ్రి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
డబ్బుల కోసం నిత్యం వేధిస్తుండడంతో ఉద్దేశ్యపూర్వకంగానే కొడుకును తలపై కొట్టి తండ్రి హత్య చేశాడని కామారెడ్డి సబ్ డివిజనల్ ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. బుధవారం సబ్ డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఎస్పీ వివరాలు వెల్లడించారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన వడ్ల నిఖిల్ రెండు నెలల క్రితమే దుబాయ్ నుంచి వచ్చాడు. అయితే వచ్చినప్పటి నుంచి చెడు వ్యసనాలకు బానిసైన నిఖిల్ ప్రతిరోజూ డబ్బుల కోసం తండ్రిని వేధించేవాడు. వేధింపులు భరించలేక ఈనెల 19న నిఖిల్‌ను తండ్రి బాలరాజు రాడ్డుతో నిఖిల్ తలపై కొట్టి హత్య చేశాడు. కొడుకును హత్య చేసిన బాలరాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్సై రాజు పాల్గొన్నారు.

## భారత దేశానికి రాజీవ్ గాంధీ సేవలు ఆదర్శనీయం

### తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త



నీలగిరి వార్త:-
రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ వైశ్య కార్పొరే షన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త మాట్లాడుతూ దేశం కోసం తన ప్రాణాన్ని పణంగా అర్పించిన నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అలాంటి గొప్ప నాయకుడు కోల్పోవడం దేశానికి లోటు అని ఆమె తెలియజేయడం జరిగింది. భారతదేశాన్ని ఐటి రంగంలో ఈ రోజు ఈ ఘనత సాధించింది అంటే 1991 ఆ టైంలో రాజీవ్ గాంధీ చేసిన కృషి వల్లనే ఈరోజు భారతదేశం ఐటీ రంగంలో ఈ స్థానంలో ఉందని. అంతేకాకుండా ఉగ్రవాద సంస్థ ఎల్టిటిఈ తమిళ తీవ్రవాద సంస్థ వల్ల దేశ భద్రతకి ముప్పు వస్తుందని అని దాని పీచుముడి అణచివేశాడు. తర్వాత ఆ తీవ్రవాద సంస్థ వల్ల గొప్ప నాయకుని కోల్పోయామని కల్వ సుజాత తెలియజేయడం జరిగింది.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి సుభాష్ రెడ్డి



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
వడ్డేపల్లి సుభాష్ రెడ్డి మెదక్ వినాయక గార్డెన్‌లో జరిగిన మాల పాటి గ్రామానికి చెందిన మిత్రుడు, మినుములు అశోక్ రెడ్డి కూతురి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కూడా పాల్గొనడం జరిగింది.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
లింగంపేట మండలం పరమల గ్రామంలో ముదిరాజ్ సంఘ సభ్యులు నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ పెద్దమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి మాజీ శాసన సభ్యులు జాజాల సురేందర్ మరియు ముఖ్యఅతిథిగా పాల్గొన్నా రాష్ట్ర శాసమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ . అమ్మవారి విగ్రహ ప్రతిష్టపన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శుక్రవారం కన్యకా పరమేశ్వరి ఆలయం పూజలో ప్రతి ఒక్కరు విధిగా పాల్గొందాం

### కామారెడ్డి పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు మొగిలిపల్లి భూమేష్ గుప్తా.



నీలగిరివార్త జిల్లా ప్రతినిధి సుందర్:-
కామారెడ్డి పట్టణంలో పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు మొగిలిపల్లి భూమేష్ గుప్తా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అమ్మవారి గుడికి అందరూ విధిగా హాజరు కావాలని పట్టణ వైశ్యలను కోరడం జరిగింది.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు రాజనాల శ్రీహరి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

నాలుగు లక్షల మంది సీనియర్ జూనియర్ తాత్కాలిక ఉద్యోగులకు ఉద్యోగులను వెంటనే ప్రభుత్వ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్. సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు రాక ఈఎస్ఐపీఎఫ్లు లేక నాన్న ఇబ్బందులు పడుతున్నారని అవుట్. సోర్సింగ్ ఏదైనా రెండు మూడు సంస్థలు రాగానే వారు ఏజెంట్స్ కి తొలగించి వేరే ఏజెంట్స్ కిఇవ్వడం ద్వారా మీరు రెండు మూడు లక్షల రూపాయలు లంచం ఇచ్చి ఉద్యోగంలో చేరితే వారికి చివరికి రెండు నుంచి నాలుగు నెలల వరకు జీతాలు రాక. తెచ్చిన డబ్బులకు వడ్డీ కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దయచేసి సీఎం రేవంత్ రెడ్డికి నా యొక్క విన్నపం త్వరగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి సీఎం కి విన్నపం తెలియజేశారు.

## ఘనంగా భారత దేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వర్ధంతి




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని మహాత్మా గాంధీ ఆసుపత్రి కూడలిలో గల స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , వరంగల్ వెస్ట్ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య , మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మావతి - భాస్కర్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్ , బస్వరాజు శిరీష శ్రీమాన్ , తోట వెంకన్న , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొరివి పరమేష్ , సిటీ యూత్ అధ్యక్షులు సలీం , మాజీ కార్పొటర్లు శ్రీయుతులు తత్తరీ లక్ష్మణ్, దామెర సర్వేషం, బిళ్ళ శ్రీకాంత్, జన్ను అరుణ్, జన్ను రవి, తాడిశెట్టి విద్యాసాగర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంటల రాజు, సీనియర్ నాయకులు శ్రీయుతులు కరాటే ప్రభాకర్, చాగంటి శ్రీనివాస్, బోలుగొడ్డు శ్రీనివాస్,జింజిరాల వేణు, %వీస%. ఇమ్రాన్, భైరబోయిన చంద్రమౌళి, సందెలా దామోదర్, తిరుపతి, అరెల్లి రవి, సేవాదల్ రాంసింగ్, మోహన్, జన్ను వేణు, బూర నటరాజు, బాలరాజు, మార్త ఆంజనేయులు, ప్రభాకర్, ఈగ శంకర్ మరియు వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అజొల్లా సాగు పాల ఉత్పాదక శక్తి పెంచి అధిక లాభాలు పొందవచ్చు: కలెక్టర్



హనుమకొండ నీలగిరి వార్త.

తక్కువ ఖర్చుతో పశువులకు పోషక విలువలు అందించే ప్రత్యామ్నాయ దాణాగా అజొల్లా సాగును చేపట్టి పాల ఉత్పత్తి పెంచేందుకు గాను కృత్రిమ తొట్టి ఫామ్‌లో అజొల్లా మొక్కలు పెంచడం ద్వారా పాల ఉత్పాదక శక్తిని పెంపొందించి అధిక లాభాలు పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. బుధవారం ఆత్మకూరు మండలం గుడెప్పాడు గ్రామంలో రత్నాకర్ రెడ్డి అనే రైతు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సహకారంతో చేపట్టిన అజొల్లా ఫామ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికంగా పోషకాలు, మాంసకృత్తులు కలిగిన అజొల్లా మొక్కలు పెంచడం ద్వారా రైతులు ఇతర పోషక ఆహారాన్ని పశువులకు అందించాల్సిన అవసరం లేకుండా అజొల్లానీ పశువుల దాణాతో కలిపి అందించడం ద్వారా పాల ఉత్పత్తిలో 15 నుంచి 20 శాతం వృద్ధి కనిపిస్తుందని, అజొల్లా మొక్కలలో మాంసకృత్తులు అధికంగా ఉండడం చేత పశువుల శరీరానికి అవసరమయిన అమినో ఆమ్లాలు విటమిన్ ఏ, విటమిన్ బి, కాల్షియం, పొటాషియం తగుపాళ్లల్లో ఉండడం చేత తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సమకూర్చుకోవడం జరుగుతుందని, అదేవిధంగా పశువుల ఆరోగ్యం పెంచి పశువుల జీవిత కాలాన్ని పొడిగిస్తుందని కలెక్టర్ తెలిపారు. అజోల్లా మొక్కలు 10 నుండి 15 కిలోల భూసారంగల మట్టిని జల్లెడ పట్టి రెండు కిలోల పేడ 30 గ్రాముల సూపర్ ఫాస్ఫేట్ గుజ్జుగా తయారుచేసి గోతులలో వేసి మొక్కలు పెంచడం ద్వారా 10 నుండి 15 రోజులు తర్వాత 500 గ్రాముల చొప్పున అజొల్లా మొక్కలు ఉత్పత్తి చేసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. తగినంత సూర్యకాంతి లభించే చెట్ల నీడలో అజొల్లా మొక్కలు ఉత్పత్తిని చేపట్టాలని ఆమె తెలిపారు. పశువులకు అధిక పోషకాలు ఇచ్చే అజొల్లా మొక్కల పెంపకాన్ని రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు అనంతరం రైతు పశువులకు ఏర్పాటుచేసిన షెడ్యూలు పరిశీలించారు. ఈ సందర్భం గా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఇంచార్జి అదనపు కలెక్టర్ మేన శ్రీను, ఏపిఓ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో ముగ్గురికి జైలు శిక్ష 21 మందికి జరిమానా

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ 03 మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం 1500/- రూపాయలు జరిమాన విధించినారు.డ్రంక్ అండ్ డ్రై/వ్ కేసులో 21 మందికి 23,000/- రూపాయల జరిమాన విధించినట్లు ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ.

## తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలను విజయవంతం విజయవంతం చేయాలి



### వరంగల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో హైదరాబాద్‌కి తరలి రావాలి

### తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (%న%-143) వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోరుకొప్పుల నరేందర్, వాంకిడి శ్రీనివాస్ ఎలెక్ట్రానిక్ అధ్యక్షులు మిట్ట నవనీత్ కార్యదర్శి నిలం శివ పిలుపు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్‌లో నిర్వహిస్తున్న సంబరాలను విజయవంతం చేద్దామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (%న%-143) వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోరుకోప్పుల నరేందర్, వాంకిడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు, 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు వరంగల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో తరలివేలుదామని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదం పుట్టిన ఓరుగల్లు చైతన్యాన్ని మరోసారి చూపించాల్సిన చారిత్రక అవసరం ఉందని అన్నారు. టీజేఎఫ్ రజతోత్సవ సంబరాల గోడపత్రికలను వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, జాతీయ కార్యవర్గ సభ్యుడు మచ్చిక అరుణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి రాపెల్లి ఉపేందర్, తౌటి కామేశ్వర్, తాటిపల్లి నరేష్, డానియల్, అల్లం రాజేష్ వర్మ, ఉమేందర్, బండి రవి ఎండీ అమీర్, భూసారపు వెంకటేశ్వర్లు, గిరగాని శ్రీనివాస్, సుధాకర్, వనం భాస్కర్ అర్షం సదానందం, రాజు, ప్రభాకర్ , కృష్ణ.చందు.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలేశ్వరంతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన కెసిఆర్‌కి నోటీసులు ఇవ్వడం దురదృష్టకరం

### భావోద్వేగ ప్రకటన విడుదల చేసిన ఎంపీ రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక 10ఏండ్లు సుపరిపాలన అందించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నరు.మహానేత, గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం తీవ్ర బాధాకరమని ప్రజలు అంటున్నరు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే గొప్ప ఎత్తిపోతల పథకం ఇది ఒక్క మేడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కాదు, మొత్తం 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు,9 సబ్ స్టేషన్లు,21పంప్ హౌస్ లు, 203కిలోమీటర్ల టన్నెలింగ్ కెనాల్స్,1531కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్,530మీటర్ల ఎత్తుకు నీళ్లను ఎత్తిపోసే సిస్టమ్, 240టీఎంసీల నీళ్ల వినియోగం.మేడిగడ్డ మొత్తం 85పియర్స్ లో కేవలం మూడంటే మూడు కుంగిపోయినంత మాత్రాన ప్రాజెక్టు పూర్తిగా విఫలమైనట్లు కాదు రాజకీయ దురుద్దేశంతో, కక్ష సాధింపు ధోరణితోనే నోటీసులు ఇవ్వడం జరిగింది తెలంగాణలోని బీడు భూములకు నీళ్లిచ్చి సస్యశ్యామలం చేయాలనే దృఢ సంకల్పంతోనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు.చార్మినార్ వద్ద చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం నుంచి దేశం దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ కు నోటీసులు



ఇచ్చారు.ఇది కాంగ్రెస్ "డైవర్షన్ పాలిటిక్స్"లో భాగమే తప్ప మరొకటి కాదు.

అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు పన్నినా, అబద్ధాలు ఆడినా, దుష్ప్రచారం చేసినా యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారు.కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది,చేస్తున్నదిప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకేఈనోటీ సులు ఇచ్చారు.ఈవిధంగా ఎన్ని నోటీసులు ఇచ్చినా,కేసులు బనాయించినా, వేధింపులకు దిగినా,కుట్రలు చేసినా బీఆర్ ఎస్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూనే ఉంటుంది.

## వరంగల్ కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో ఘన నివాళి





వరంగల్ సిటీ నీలగిరి వార్త.

రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు కూరగాయల మార్కెట్లో ఘనంగా నిర్వహించారు అనంతరం మార్కెట్ ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీ జారత్ శ్రీనివాస్ గులాం సర్వర్ మున్న మాట్లాడుతూ భారత దేశ ఆరో ప్రధానిగా దేశానికి ఎంతగానో సేవలు అందించినారు తమిళనాడులో నీ శ్రీ శ్రీపెరంబుదూర్ ఎన్నికల ప్రచారంలో ఉండగా ఉగ్రవాదం మూకలు లిబరేషన్ టైగర్ ఆఫ్ తమిళ్ మహిళ మానవ బాంబ్ బ్లాస్టింగ్ జరుపగా 1991లో మరణించినారు ఆయన మరణం అనంతరం ఈ రోజున ఉగ్రవాద వ్యతిరేక దినంగా ప్రకటించారు 27 డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ భారతదేశానికి టెక్నాలజీని కంప్యూటర్ దేశ ఆర్థిక అభివృద్ధి పారిశ్రామిక రంగంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఎంతగానో కృషి చేశారు ఇప్పటికీ 34 వర్ధంతిగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జారతి శ్రీనివాస్ జెనరల్ సెక్రెటరి గులాం సర్వర్ మున్నా గారు మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ బాధ్యులు మల్లూరి బాబురావు పర్ష గోపి కర్రె వెంకన్న నాగేశ్వరరావు ఉగ్గె యుగేందర్ శీలం పిన్న మల్లేశం సత్యనారాయణ కాసర్ల రాజు దామర కొండ కర్ణకార్ రాంప్రసాద్ కిషన్ వెంకటేశ్వర్లు శీను నాగరాజ్ విజయ్ హరి తోట సుధాకర్ సీనియర్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నవ భారత నిర్మాత రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు నేషనల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో సుమారు 60 మందితో నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.అనంతరం రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంస పత్రాలను అందజేసిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, యూత్ అధ్యక్షుడు. తదనంతరం తలసేమియా వ్యాధితో బాధపడుతు చికిత్స పొందుతున్న వారిని సందర్శించి వారికి మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే నాగరాజు .అదేవిధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈవీ శ్రీనివాస్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యుడు ఈవి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అశ్విన్ రాథోడ్, రమాకాంత్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ నేహాల్, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెవ్వ శివరామకృష్ణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్, జిల్లా, మండల, డివిజన్, గ్రామ యూత్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడల్లో రాణించిన మహిళ కానిస్టేబుల్‌ను అభినందించిన సిపి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడలో రాణించిన ఆర్మూడ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం అభినందించారు. వరంగల్ పోలీస్‌కమిషనరేట్ ఆర్మూడ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జి.స్పందన గత నెల పంజాబ్ రాష్ట్రం జలంధర్ నిర్వహించిన మొదటి ఆల్ ఇండియా పోలీస్ కబడ్డీ క్లస్టర్ 2024 - 25 క్రీడా పోటీల్లో ఫెన్సింగ్ క్రీడలో సినియాన్ వుమెన్స్ టీం ఫాయిల్ విభా గంలో కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన స్పందనను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే పోలీస్ సిబ్బందికి పూర్తి సహకారాన్ని అందించడం జరుగుతుందని. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సహకాలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిసిపిరవి, ఏ.ఆర్ ఏసిపి అంతయ్య పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిపై హన్మకొండ కలెక్టర్‌కి ఫిర్యాదు



హనుమకొండ నీలగిరి వార్త.

పదవీ కాలం ముగిసిన వెంటనే నైతికంగా వైదొలిగి ఎన్నికలు నిర్వహించాల్సిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అనైతికంగా పదవుల్లో కొనసాగుతూ ఆర్థిక లావాదేవీలు జరపడాన్ని నిరసిస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (%న%-143) ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ గౌరవ శ్రీ ప్రావీణ్య గారికి పిర్యాదు చేయడం జరిగింది. ప్రెస్‌క్లబ్ కమిటీలో ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు 13 మంది సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కి ఇవ్వడం జరిగింది. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పదవీ కాలం ముగిసిన తర్వాత జరుగుతున్న ఆర్థిక లావాదేవీలపైన కలెక్టర్‌కి సవివరంగా వివరించడం జరిగింది. అన్ని సావధానంగా విన్న కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి జర్నలిస్టులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం మీద సంతకాలు చేసిన వారిలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు గోకారపు శ్యాం కుమార్, బొడిగే శ్రీనివాస్, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సంపేట సుధాకర్, బూర్ల నరేం దర్, నన్నపునేని భరత్, మంచాల రాజు, దొమ్మాటి శ్రీకాంత్, కందుకూరి సంజీవ్, వీరగోని హరీష్, కమటం వేణుగోపాల్, గుండెబోయిన దిలీప్ కుమార్ ఉన్నారు. కలెక్టర్‌ను కలిసి పిర్యాదు చేసిన వారిలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్‌తో పాటు ప్రెస్ క్లబ్ కమిటీ బాధ్యులు తదితరులు ఉన్నారు.

## భూ నిర్వాసిత బాధితులకు పరిహారం చెల్లించాలని వినతి



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి '

జెకె ఓసీ విస్తరణలో భాగంగా వ్యవసాయ భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసిత బాధితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని స్థానిక సింగరేణి జిఎంకు అఖిలపక్ష నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓసీ తీసే ప్రాంతం మినహా సింగరేణి క్వార్టర్స్ సొంత ఇండ్ల భూమిని రెవెన్యూ కి అప్పగించాలని అన్నారు. ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో త్రాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సింగరేణి సంస్థనే చేపట్టాలని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఓసీ ప్రభావిత ప్రాంత ప్రజల సంక్షేమం పట్టించుకుంటే ఓసీ పనులను స్వాగతించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు అబ్దుల్ నభి, పూనెం సురేందర్, వెన్నంపల్లి శ్రీనివాస్, ఎట్టి కృష్ణ, క్లింట్ రోచ్, సదరం మహేష్, బిలాల్, దనసరి రాజు, మాచర్ల విజయ్, పోతిరెడ్డి సారంగపాణి, హరిసింగ్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో ముగ్గురికి జైలు శిక్ష 21 మందికి జరిమానా

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ 03 మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం 1500/- రూపాయలు జరిమాన విధించినారు.డ్రంక్ అండ్ డ్రై/వ్ కేసులో 21 మందికి 23,000/-రూపాయల జరిమాన విధించినట్లు ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ.

# నకిలీ విత్తనాలు నుండి రైతులను కాపాడాలని వినతి



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:
నకిలీ విత్తనాల నుండి రైతులను కాపాడాలని ఇల్లందు మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు బావ్ సింగ్, మండల రైతు నాయకులు ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానకాలం ముందుగానే రావడంతో విత్తనాల కొరత ఏర్పడడంతో జీలుగు, జనుము లాంటి పచ్చిరొట్ట విత్తనాలు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక ధరకు మార్కెట్ లో విక్రయించడం చాలా దారుణం అన్నారు. మార్కెట్లో సరిపడా విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో అదునుగా భావించి దళారులు పచ్చిరొట్ట విత్తనాలు రెండు మూడు రేట్లకు విక్రయిస్తున్నారని అలాంటి దళారుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతుల అవసరాలను గమనించిన దళారులు మార్కెట్లోకి కొత్త కొత్త బ్రాండ్ల నకిలీ విత్తనాలను సరఫరా చేసి రైతులను నిండా ముంచుతున్నారు అన్నారు. దళారుల పట్ల అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాసాని హరి ప్రసాద్ యాదవ్, భూక్య సురేష్, దారావత్ రమేష్, భూక్య హుస్సేన్, అజ్మీరా రాందాస్, బోడా రమేష్, అజ్మీర చిన్నబాబు, ఉపేంద్రరావు, వారా రమేష్, అజ్మీరా మంజీ, లక్ష్మీనారాయణ, శంకర్, రాంజీ, మంగీలాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:
మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయడమే కాకుండా విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన వ్యక్తి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీదేనని గుర్తు చేశారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీనీ మరోవైపు ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపించారని అలాంటి వ్యక్తిని దేశద్రోహులు బాంబులతో దాడి చేసి హత్య చేయడం దారుణమన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను అందిపుచ్చుకొని ఆ దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు, పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, పట్టణ మండల కార్యదర్శి జాఫర్, కిరణ్, బొల్లా సూర్యం, మండల రాము, మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, డి శివకుమార్, జీవి భద్రం, నందకిషోర్, గుడంపల్లి సతీష్, పర్రె శ్రీను,ఎర్రసంగి ఎంకన్న, సుదర్శన్ కోరి, గోపగాని రాజు, చెంచమ్మ, ఇమామ్, ఆజాం, జె.వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వఆసుపత్రులకు ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ బ్రాండింగ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త
తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మంత్రి ప్రభుత్వ ఆసుపత్రులను ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలుగా మార్చడంలో తీవ్ర నిబద్ధత కలిగి ఉన్నారు, అధునాతన రోగి సంరక్షణ మరియు అసాధారణ సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ దృష్టిని సాధించడానికి అధికారులు ముందస్తుగా ఆసుపత్రులను సందర్శిస్తున్నారు. ఈ చొరవలో డాక్టర్ అజయ్ కుమార్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ తెలంగాణ కమిషనర్ కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుండి 40 ఆసుపత్రులను ఎంపిక చేశారు, వాటిలో 3 ఆసుపత్రులు రంగారెడ్డి జిల్లా నుండి ఉన్నాయి. 1.కొండాపూర్ జిల్లా ఆసుపత్రి, 2,వనస్థలిపురం, 3,షాద్‌నగర్. రోగి సంరక్షణ మరియు ఆసుపత్రి సేవలను మెరుగుపరచడానికి మెరుగైన చర్యలను సూచించారు, ఇది సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడం, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం మెరుగైన మరియు అధునాతన రోగి సంరక్షణ కోసం నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను నిర్ధారించడం ద్వారా ఈ ఆసుపత్రులకు సానుకూల బ్రాండ్ ఇమేజ్‌ను నిర్మించడంలో దోహదపడుతుందిఅనిఆయన తెలిపారు.

# దివ్యాంగుల సమస్యలు తీర్చండి

## మేకల అశోక్ కుమార్ ముదిరాజ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త
శేరిలింగంపల్లి నియోజకవర్గం దివ్యాంగుల సమస్యలు తీర్చాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ ముదిరాజ్‌తో పాటు బంజారాహిల్స్ లోని వారి కార్యాలయంలో కలిసిన శేరిలింగంపల్లి దివ్యాంగుల అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ నియోజకవర్గంలో దివ్యాంగుల కు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక కేవలం పింఛన్ల పైనే ఆధారపడి బ్రతుకుతున్నారని చాలామంది స్వయం ఉపాధి లేక పింఛన్ల మీద బ్రతకడం కష్టంగా ఉందన్నారు. దివ్యాంగుల స్వయం ఉపాధి సంక్షేమ భవనం కట్టించాలని దాని ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కోరారు. దివ్యాంగులు స్వశక్తితో ఎదగడానికిసహకరించాలని అన్నారు.

# సర్వ సుందరంగా ముస్తాబైన వరంగల్ రైల్వే స్టేషన్

## నేడు వర్చువల్‌గా ప్రధాని మోడీ ప్రారంభం







వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
తెలంగాణ రైల్వే మౌలిక సదుపాయాలకు భారీ ప్రోత్సాహం అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేసిన వరంగల్ రైల్వే స్టేషన్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే 22న ఉదయం 9:30 గంటలకు వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ₹25.41 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన వరంగల్ రైల్వే స్టేషన్ ఆధునిక సౌకర్యాలతో ప్రారంభానికి సిద్ధమైంది పునరుద్ధరించబడిన కొత్త స్టేషన్ భవనం వెయిటింగ్ హాళ్లు. సుందరీకరించబడిన రెండో ప్రవేశద్వారం చుట్టూ ఉన్న ప్రదేశం.ప్రయాణికుల ర్యాంపులతో 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జ్. 3 లిఫ్టులు%ు% నాలుగు ఎస్కలేటర్లు. మెరుగైన ల్యాండ్‌స్కేపింగ్ ముఖభాగం లైటింగ్. ప్లాట్‌ఫాం పునరుద్ధరణ అదనపు ప్లాట్‌ఫాం షెల్టర్. వరంగల్ అమృత్ స్టేషన్‌లో మెరుగైన ఈ సౌకర్యాలు, ప్రయాణికుల ప్రయాణ అనుభవాన్ని సులభతరం చేయడంతో పాటు ఈ ప్రాంత ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతాయి.

# ములకలపల్లి కుమారి పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

## సిపిఎం రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ ...

ములకలపల్లి కుమారి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించిన" సిపిఎం పార్టీ కేంద్రకమిటీసభ్యులు" తమ్మినేని వీరభద్రం"సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ"



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 21
మునగాల: ములకలపల్లి కుమారి పార్టీకి చేసిన సేవలు మరువలేని సిపిఎం రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం కేంద్ర కమిటీసభ్యులు తమ్మినేని వీరభద్రంలు అన్నారు. బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు సతీమణి ములకలపల్లి కుమారి భౌతిక ఖాయం పై పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, ములకలపల్లి రాములు పార్టీ నాయకుడిగా ఎదగడంలో కుమారి పాత్ర మరువలేనిదనిఅన్నారు. పార్టీ నాయకుడిగా,ప్రజాప్రతినిధిగా తన భర్త రాములు ఎన్నికై ప్రజా సేవలో ఉన్నప్పుడు ఆమె ఎంతో ఓర్పుగా ఉంటూ అన్ని విధాలుగా ఆయనకు సహాయ, సహకారాలు అందించారనిఅన్నారు. ఇంటికి వచ్చేనాయకులకు,కార్యకర్తలను ఆప్యాయతగా పిలుస్తూ వారికి భోజనాలు పెట్టే వారన్నారు. భర్త పార్టీ పనిలోఉండగా ఆమె కుటుంబ బాధ్యతలు చూస్తూ పిల్లలను పెంచిపోషించిందని అన్నారు.మునగాల మండలంలో శత్రువుల భారీనుండి పార్టీని, కార్యకర్తలను కాపాడటంలో ములకలపల్లి రాములు, ఎంతో కృషి చేశారని అన్నారు.పార్టీ ఆధ్వర్యంలో,జరిగే అనేక ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు.ములకలపల్లి రాములుకు చేదోడు వాదోడుగా ఉండటమే కాకుండాపార్టీ, ప్రజాసంఘాల కార్యక్రమాల్లో పాల్గొనేదని అన్నారు. పార్టీ, ప్రజాసంఘాల మహాసభలుజరిగినసందర్భంగా వాలంటీర్ గా అనేక సేవలు అందించడంలో కుమారి ముందువరుసలో ఉండేది అన్నారు.అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం జాతీయప్రధానకార్యదర్శి బి.వెంకట్ మాట్లా డుతూ, వ్యవసాయకార్మిక సంఘం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో సమావేశాలను కుమారి చాలా ఉత్సాహంగా పాల్గొనేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమంలో గత 30 ఏళ్లుగా పనిచేస్తున్న సందర్భంలో అనేకసార్లు నేను వారి ఇంటికి వెళ్లిన సందర్భంలో చాలా ఆప్యాయతతో పలకరించి కలగొలుపుగా ఉండేది అన్నారు. రాములుకు అండదండలుగా ఉండే కుమారి మరణించడం చాలా బాధాకరమనిఅన్నారు.

ఈ అంతిమ యాత్రలో సిపిఎం సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు, డిజి నరసింహారావు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి,మల్లు లక్ష్మి,బండారు రవి కుమార్, ఎండి జహంగీర్ వ్యవసాయకార్మికసంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రధానకార్యదర్శి వి వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పెట్ల స్కైలాబ్ బాబు,ఆర్ వెంకట రాములు, ప్రసాద్, నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు, కొండ మడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ, డబ్బికారు మల్లేష్, సిపిఎం నల్గొండ జిల్లాకార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పాలడుగు ప్రభావతి,పాలడుగు నాగార్జున, చిన ... సభ్యులు కల్లూరు మల్లేశం, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు,కోట గోపి,మట్టిపల్లి సైదులు,చెరుకు ఏకలక్ష్మి, వ్యవసాయకార్మికసంఘం రాష్ట్రనాయకులు బొప్పన పద్మ, జగన్, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వట్టపు సైదులు, ఎం ముత్యాలు,షేక్ సైదా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, దేవరం వెంకటరెడ్డి, నందిగామ సైదులు, వెంకన్న,శంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రరాజ్యాలకు సవాళ్లు విసిరిన మిస్సైల్ తయారీలో ఒకడైన మన ఓరుగల్లు గీసుకొండ ముద్దు బిడ్డ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
గాలి కంటే ఆరు రెట్ల వేగం అంటే సెకనుకు రెండు కిలో మీటర్లు నిమిషానికి నూట ఇరవై కిలో మీటర్లు వేగంతో ప్రయాణించే హైపోసోనిక్ మిసైల్లను స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసి అగ్రరాజ్యాలకు సవాలు విసిరిన టీం సభ్యుల్లో ఒకడు మన తెలుగోడు మన గీసుకొండ గ్రామ ముద్దు బిడ్డ అతనే మన వీరగొని సందీప్ఇది హీరోయిజం అంటే.గౌరవం ఇవ్వాలిసింది కరెన్సీ కోసం కెమెరా ముందు కులికే నటులకో, సెంచరీలు కొట్టే క్రికెటర్లకో, తొడగొట్టి రైలాపి దూపూలతో వందమందిని చితక్కొట్టే యాక్టర్లకు కాదు.యాడ్ రెమ్యూనేషన్ పెంచుకునేందుకు సెంచరీలు చేసే క్రికెటర్లకు కాదు.హీరోలంటే శత్రుదేశం మనవైపు చూడాలంటేనే వెన్నులో వణుకు పుట్టించే సైంటిస్ట్ వీరగొని సందీప్ లాంటి వాళ్ళు మన అసలు హీరోలు.

మన అభిమానానికి అర్థం పరమార్థం ఉండాలి. వీళ్ళు మన అభిమాన హీరోలు అంటే... ఇలాంటి హీరోను కన్న వారి తల్లికి పాదాభిషేకం చెయ్యాలి, ఇదీ నా భారత భూమి, ఈ దేశంలో ఉన్న మహానుభావుడుకి పాదాభివందనం, మనవి ఏమనగా ఈ హీరో గురించి ఎంత చెప్పినా తక్కువే.

# లక్ష్మీ దీప్తికి గణితంలో పీ.హెచ్.డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని వెంకట లక్ష్మీ దీప్తి డాక్టరేట్ కు అర్హత సాధించారు. నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యల గణిత నమూనా, విశ్లేషణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె చేసిన పరిశోధన అనువర్తిత గణితం, ద్రవ డైనమిక్స్ రంగానికి గణనీయమైన సహకారాన్ని సూచిస్తోంది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

4వ-ఆర్డర్ రంజ్-కుట్టా పద్ధతి, షూటింగ్ టెక్నిక్ తో మ్యాట్ ల్యాబ్, మాథమెటికాలోని సిమ్యులేషన్ల ద్వారా ఆమె కనుగొన్న విషయాలు, ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో వినియోగించేందుకు గాను విలువైన అంతర్దృష్టులను అందిస్తాయన్నారు. ఈ పరిశోధనలో భాగంగా, ఆమె ఆరు పరిశోధనా పత్రాలను ప్రముఖ జర్నళ్లలో ప్రచురించినట్టు తెలియజేశారు.

డాక్టర్ లక్ష్మీ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



డాక్టర్ లక్ష్మీదీప్తి సాధించిన విజయం, అధిక-ప్రభావ పరిశోధనలను ప్రోత్సహించడంలో, సైన్స్, ఆవిష్కరణలలో భవిష్యత్తు నాయకులను పెంపొందించడంలో గీతం యొక్క అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.

# కార్మికులు"కర్షకులకు"పేదలకు అండగా నిలిచేది కమ్యూనిస్టులే

## సిపిఐ రాష్ట్రకార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్

## సిపిఐ మండల కార్యదర్శిగా చిల్లంచర్ల ప్రభాకర్

## ఏకగ్రీవంగా ఎన్నిక

## పార్టీబలోపేతంచేయడానికి కృషి చేస్తా

## సిపిఐమండలకార్యదర్శి చల్లంచర్ల ప్రభాకర్



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 21
మునగాల:కార్మికుల కర్షకుల మధ్యతరగతి జీవులకు అండగా నిలిచేది కమ్యూనిస్టు లే అని సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు, బుధవారం మునగాల మండలకేంద్రంలో జరిగిన మండల మహాసభకు ముఖ్యఅతిథిగాహాజరై మాట్లాడారు,చట్టసభల్లో సీట్లు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజలమధ్య నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగనిపోరాటంచేస్తున్న కమ్యూనిస్టులే నిజమైనదేశభక్తులు అని అన్నారు,మునగాల పరగణ లో భూసమస్యలపరిష్కారంకోసం తెలంగాణసాయుధపోరాటంలో నిజాంనిరంకుశపాలనలోవ్యతిరేకంగా పోరాటాలు చేసిన గడ్డ మునగాలఅనిఅన్నారు.సిపిఐజిల్లాకార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో దేశసమగ్రతకు సమైక్యతకు కమ్యూనిస్టులు అంకితమైపనిచేస్తున్నారని ఎలాంటి ప్రతిఫలక్ష లేకుండా పనిచేస్తున్న లక్షలాదిమంది కార్యకర్తలు నుండే సిపిఐ 100 సంవత్సరాలుగా సజీవంగాఉందని అన్నారు. అంతకుముందు సిపిఐ పార్టీకార్యాలయంలో సిపిఐ జెండాను ఎగరవేశారు. సిపిఐ మండలకార్యదర్శిగా చిలంచర్ల ప్రభాకర్,ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు, ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ,సిపిఐ పార్టీ కృషి చేస్తానని, గ్రామ గ్రామాన గ్రామకమిటీలు వేసిపార్టీ మరింత పుంజుకునేందుకుశక్తివంచన లేకుండా,కృషిచేస్తాననిఅన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాఘవరెడ్డి,శ్రీనివాస్, సాలె రవి, శివా నాయక్, ప్రజాసంఘాలనాయకులు కార్మికులు తదితరులుపాల్గొన్నారు.

# భారతమాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 21
మండలకేంద్రంలో మాజీప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కొమ్ము ఈదరావు, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు,ఆధునిక భారతానికి పునాదులు వేసి , అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి, ఆఖరి క్షణంవరకు దేశంకోసం, బ్రతికిన నేత,మహానేత మన స్వర్గీయ మాజీప్రధాని రాజీవ్ గాంధీ,అని కొనియాడారు. ఈకార్యక్రమంలోమండలకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, మండల సీనియర్ నాయకులు చింత కాయల నాగరాజు,మండవ శ్రీను,పనస విజయ్ కుమార్, మధు, శర్మ, గోవర్ధన్, చక్క కిషోర్ ,శెట్టి శ్రీను,శ్రీను నవీన్, తదితరులు పాల్గొన్నారు.